శ్రీ శారదాంబాయై నమః



శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక

ప్లవంగ - శ్రావణ భాద్రపదములు

సంపుటము 56 సంచిక 3

★

సంపాదకుడు

కాకరపర్తి కృష్ణశాస్త్రి.

శ్రీ శారదాంబాయై నమః



శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక

ప్లవంగ - శ్రావణ భాద్రపదములు

సంపుటము 56 సంచిక 3

★

సంపాదకుడు

కవికంఠీరవ, కవిమూర్ధన్య, ప్రౌఢకవిచంద్ర, విద్వత్కవివర,
బ్రాహ్మీభూషణ కాకరపర్తి కృష్ణశాస్త్రి.

సంవత్సరమునకు చందా రు 3/-

విడిప్రతి 0-60 పైసలు

ఆంధ్రసాహిత్యపరిషత్తు

ప్రతిష్ఠాపకులు :

ఆంధ్రభోజ, మహారాజ,

శ్రీ శ్రీ శ్రీ రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు బహద్దరువారు సి. బి. ఇ., డి. లిట్, పిఠాపురము మహారాజావారు.

శ్రీ శ్రీ శ్రీ వేంకటగిరి మహారాజావారు.

శ్రీ శ్రీ శ్రీ బొబ్బిలి మహారాజావారు.

వ్యవస్థాపకులు :

శ్రీ జయంతి రామయ్యగారు

ఉద్ధారకులు :

శ్రీ రాజా వేంకటాద్రి అప్పారావు బహద్దరువారు, జమీందారు, ఉయ్యూరు.

ఆంధ్రసాహిత్య పరిషత్తు (రిజిష్టర్డు)

కా కి నా డ

అ ధ్య క్షు లు

విమర్శకాగ్రేసర ఐతిహాసికసమ్రాట్

శ్రీ బండారు తమ్మయ్యగారు

ప్రధానకార్యదర్శి, కోశాధికారి

అ భి న వ భో జ

శ్రీ దంటు భాస్కరరావుగారు

సహాయ కార్యదర్శి

కవిశిరోమణి, ఉభయభాషాప్రవీణ (A)

శ్రీ దువ్వూరి సూర్యనారాయణశాస్త్రిగారు

కార్యనిర్వాహక సభ్యులు

1. శ్రీ కోకా శివనాథశాస్త్రిగారు
2. బాలవ్యాస, శ్రీ వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు
3. భాషాప్రవీణ, వ్యాకరణ విద్యాప్రవీణ
   శ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రిగారు
4. కవిమూర్ధన్య, ప్రౌఢకవిచంద్ర
   శ్రీ కాకరపర్తి కృష్ణశాస్త్రిగారు
5. శ్రీ కుందూరి ఈశ్వరదత్తుగారు, బి. ఏ;
6. శ్రీ జయంతి బుచ్చిరామశర్మగారు
7. శ్రీ చిరువోలు కోటీశ్వరరావుగారు
8. శ్రీ దామెర రాజగోపాలరావుగారు, బి. ఏ;
9. శ్రీ వేదుల రామచంద్ర కీర్తిగారు, ఎమ్. ఏ; (ఆనర్సు)
10. సాహిత్యవిద్యాప్రవీణ, ఉభయభాషాప్రవీణ
    శ్రీ ఓలేటి వెంకట సుబ్బరాయశాస్త్రిగారు
11. శ్రీ కావలి శ్రీరామమూర్తిగారు, బి. ఏ., బి. ఎల్;
12. శ్రీ నరసింహదేవర కృష్ణశాస్త్రిగారు

విషయసూచిక

ప్లవంగ ... శ్రావణ భాద్రపదములు

సంపుటము ౫౬ సంచిక ౩

వర్షఋతువు

(శ్రావణ భాద్రపదములు)

తే. పశ్చిమంబున నింద్రచాపంబు వొడిచె
నిందు నెలఁ జుట్టెఁ బరివేషమండలంబు
గగనమార్గంబునందు నాగడప లెగసె
నంబుధరమాలికలు దక్షిణంబు నడచె.

క. ఉఱుముఱిమి మూలగాడ్పులు
సఱచి విసరఁజొచ్చె మదనసంహరు దెసఁ గ్రొ
మ్మెఱుఁ గుద్భవించెఁ గప్పలు
గఱరవట్కారరవవరరగట్టని యఱచెన్.

ఉ. తూనిఁగ లాడఁజొచ్చె దివి దాఁటి భ్రమింపఁగఁ జొచ్చెఁ బిచ్చుకల్
మానక యుబ్బి గబ్బిలుఁగు మాటికిమాటికిఁ గొల్చెఁ గొమ్మపై
వాన యవశ్య మింక బహువాసరముల్ పడిపట్టునం చొగిన్
వానికి వాని కాడిరి యవారణఁ బౌరులు గంచిలోపలన్.

మ. గ్రహసిద్ధాంతకళావిదుల్ సలిలనక్షత్రంబు నీహారరు
క్సహవాసంబున నభ్రవీధిఁ బరివేషస్థాయియై యుండుటన్
బహుబాధల్ వడఁగల్గు నంచుఁ దమలోఁ భాషింపఁగాఁ గంచిలో
గృహమేధుల్ భయమంది రింధనతృణక్లేశంబు చింతించుచున్.

చ. తటిదభిఘాతవేగమున ధారలు జోరున జాఱుచుండఁగాఁ
బిటిలుపిటిల్లనం బ్రిదిలి ప్రేలిపడం దొడఁగెం జతుర్దిశా
తటముల మండుచుం బిడుగుతండము కాంచిపురీజనంబు హృ
త్పుటములు జల్లన న్మఘవపుత్రుని పేళ్లు పఠిం జపింపఁగన్.

—శ్రీనాథుఁడు.

కావ్యములందలి వారకాంతలు-

వారికట్నములు

శ్రీ పలగాని గోపాలరెడ్డి, M. Sc;

(గతసంచిక తరువాయి)

రోవెలకు నే నెయిచ్చితి
నీవెలదికిగిన్నె వేశ్యకిచ్చినయది గై
కోవచ్చునె మఱలగనా
యీవికి తిరుగెందుగలదె యిం డది మఱలన్ (వైజ 4 ఆ-126 ప)

రోవెలనిచ్చుటకు రోయిడుట, రోపెట్టుట, రోవాటిడుట యనియు పుచ్చుకొనుటకు రోవట్టుట యనియు నందురు.

సాధారణముగా వృద్ధవేశ్యమాత యీ కట్నమును నిర్ణయించి వసూలుచేసెడిది.

అద్దిసెమ్మది వదలని చల
మొదవగ తనసుతకు పైడి యొక్కనిద్దురకుం
బదివేల మాడలీయక
కదియగనీ దెట్టి విటశిఖామణినైనన్. (శుక-3 ఆ-24 ప)

యీపద్యమున పైడి వద-భావము స్పష్టముగా నున్నది. రూప వయో విలాసాదులను బట్టి నిర్ణయించ బడున దీకట్నము కాన ఫలాన స్త్రీ కెంత పైడియో తెలిసికొన గోరుచో తాంబూలాదులు బంపి తెలును కొనవలయును. దేవ దేవి చోళాధీశుని ముందు నాట్యము జేయగా

నాయకుడు బాపురే బాపురే యటంచు
కట్నములు పైడి కోర బాగాలు నంప (వైజ-1ఆ-129ప)

(పోక ఫల భాగములు=బాగాలు. వాని వ్రక్కలు=వక్కలు పోకఫలపు చెక్కలు=చెక్కలు).

పైడిని రాత్రి గాకముందే వేశ్యయింటికి పంపవలసియుండును. మధురా పుర పుష్పలావికలను శ్రీకృష్ణదేవరాయలు వర్ణించుచో:

చతురవచన విలాసాంగ సౌష్ఠవముల
బసిడి ద్రావ్యమిచ్చినట్టి యప్పణతియ అవ
బతికి కైదువలందిచ్చు రతివిధమున
విటులకిత్తురు మరివారు విరులుపురిని (ఆము-2 ఆ-22 ప)

రాజవాహన చరిత్రములో పూలబేరమున "పైడి-ముడిపూవులు" శ్లేషతో వాడబడియున్నవి.

....
పైడి యీముడిపువ్వులకోసగదగదె
..............................(1 ఆ-57 ప)

పైడిముందుగనే వేశ్య తీసికొనెడిదన్న విషయము క్షేత్రయ్యపదముల (116) వలననూ తెలియనగును. రోవాటికుటను నన్నెచోడుడిట్లు వర్ణించెను.

ఉ. రోయిడబంచువారు దగరోసి లతాంగులజూచి మెచ్చుచున్
రోయిడువారునగ్గలపు రోయిడ లంజలసప్పురంబులో
రోయుచువచ్చువారు గనిరోయుచితంబుగనిచ్చి గ్రమ్మఱం
బోమెడువారు రోయిడగబొల్తుల గానగ రోయువారలన్
(కుమా-8 ఆ-133 ప)

పైడిని తెచ్చినవారిని వేశ్యలు గౌరవించు విధమిది

జాలవల్లికతోడ బాగాలుదెల్ల
నాకులును గైరవళ్ళు గంధాక్షతములు
గప్పురము బైడిచెరగుల దుప్పటియును
నెదుటబెట్టిన (నవ్విటు డిట్టులనియె) (వైజ-4 ఆ-7 ప)

వృద్ధవేశ్యవాకిట శునకంబువోలె వాకిటకాపుండి వేశ్యవెల వసూలు చేసెడిది.

తే. అవలఁ బోవట్టి యెంత కేమైన నిద్రి
కూఁతుఁ బోనీదు బోఁ కాకుఁ గాఁచుకు కోఁజుకు
నాఁడవశ్యంబు బిలిపించు సనువువిటుల
దల్లియుల్లుండ్రి బెదబూచి ధనపిశాచి (వైజ-2 అ-83 ప)

పాతబాకీలను నిష్ఠురోక్తులాడి నిక్కచ్చిగా వేశ్యమాత వసూలు జేయు విధము శుకసప్తతిలో గలదు.

క. ఇమ్మెడఁ గలిగిన రోవెల
యియ్యక నాకెఱుకలేక యిట నేనింటం
దయ్యమువలె నుండఁగ ఘా..........................
తొయ్యలితో నెట్లుగూడితో నేనెఱుంగన్.

క. పై డేమిభ్రాంతి యిదిగో..........................
నేఁడిచ్చెదు మ్రిచ్చువగల నెలత రమింపం
బోఁడిమి చెడదే మఱి బురి
కాఁడవు దగఁ గొదవలేజగంబు లెఱుంగున్

తే. నిన్న నేనన్న యొఱఁగి నాచిన్నదాని
నక్కటా యోడ కేవున నమ్మకొందు
వేమిటికి జాఱవిడచితి వింతెకాని
యంత దబ్బఱ కాఁడ వీవాదొకావా.

తే. మంచిమణులకు వెల బోసగించువేళ
హెచ్చు వెలలకు సొమ్ము జేయించు చోట
నగరి జాలెలు నీ యింటిని గిడియున్న
వింత మాకేల మా రొక్కమిచ్చి పొమ్ము (శుక-3అ-35నుంచి 39)

నాట్యాది సమయముల నానంద సూచకములుగా నిచ్చుదోవుల ప్రసక్తి వైజయంతీ విలాసము ఆముక్తమాల్యదలలో నున్నవి. దైవము, రాజు, బాలుర, వేశ్యలను చూచుటకు శూన్యహస్తములతో గాక దర్శనమును కానుకలతో పోవలయునన్నది లోకోక్తి.

.....పాండ్యభూపాలుండు ... ...
కొలువున్న వేళను కోమరొప్పనొక్క— ... ...
జలజరాగంబు దర్శనమిచ్చి కాంచి
యతనిమన్ననచేత నచటగూర్చుండి
.........................(చొక్కనాథ చరిత్రము-4వ లీల)

యీకానుక వేశ్యలకిచ్చుట రుక్మాంగద చరిత్రములో గలదు.

తే. దర్శనంబిచ్చె తాతలతరమునాటి
కట్టుబండియొక రైకు నెట్టవముగ
బరువుతో గూడు నూయెల పట్టెమంచ
మర్పణముచేసె నొక్కకళితాంశు ముఖికి. (4 ఆ-104 ప)

మైసూరుప్రాంతమున వేశ్యనుజూడబోయిన దర్శన మిచ్చుకొనవలయు నన్న యాచార మిప్పటికిని గలదట. ప్రతిఫలములేని ఖర్చునకు దర్శించుకొనుట యను వాడుక యింకనుగలదు. నెట్టనమను కానుక వివరములు తెలియరాకున్నవి. మఱికొన్ని కానుకలు—

1. కోరికోరి చేర్ధనములిచ్చి వేడుకొన్నాడా...(క్షేత్ర-132)

2. ....
తెంకణకొంకణ ద్రవిడదేశనృపాలకు లంటుకాండ్రలై
కంకణముద్రికాళికయి కానుకలిచ్చి వసింతురింట...
(వైజ-2 ఆ 71 ప)

(3) అలీనచః కార్పణ్యం
బాలేమల చెవులసోకిదధమాన్వయజీ
గ్రాలావణ్యుల పిలుపున
కైలాభము దెలిపెనేని నవి శ్రీలగుటన్.

కరడము, చేదరిశెనము, చేకానుక లీతరగతికి చెందినవి. ధనవు (జాలె) సంచులనిచ్చుట శుకసప్తతిలో గలదు.

... ...

... ... తనదుసెట్టి బొత్తులకేమొ

బాసలట బండికండ్లట ... ... (2 ఆ-112 ప)

సెట్టిబొత్తులన సంగజకేళీవ్యాపారులు, బండికండ్లన చక్రాంకిత నాణెములని నర్థము. శ్రీ పి. గణపతిశాస్త్రిగారి విశాలనేత్రాలులో శ్రీరంగమున నివి చెలామణిలో నుండెనని తెలియుగలము. మైసూరురాజులు దిండిగల్లుపై దండయాత్ర జేసినప్పుడు తిరుమలనాయకుడు పాలెగాడైన రంగననాయకుని సైన్యపు ఖర్చులక్రింద 16000 చక్రపణములు కోరుట దానిని చెల్లింపలేక రంగననాయకుడు ప్రాధేయపడి 7000 లకు తగ్గించుకొనుట William Taylor తన Oriental Historical Manuscripts in the Tamil literature (2 వ వాల్యుం-171 వ పుట) లో తెలిపియున్నాడు.

ఆదాయముతక్కువైన పూర్వవిటోచ్చాటన వృద్ధవేశ్య చేయించు విధము: చదలువాద మల్లనకవి రచించిన విప్రనారాయణచరిత్రమునందు నిరంకుశోపాఖ్యానమునందు వర్ణించబడియున్నది.

విటులిచ్చెడి ధనేతరములందు చీరలు ముఖ్యమైనవి.

మాటలిక వేయునేటికి నేటిరాత్రి
చీరబు త్తెంచె నుడిగాలవార్కిచేత
నూరియేలిక రాజకుమారుడల్ల
పెద్దజొకట్ల పోవులపిల్లవాడు (నిరం-2ఆ-138 ప)

నేటిరాత్రి చీర బుత్తెంచుననిగాక నేటిలాత్రిచీర బుత్తెంచెనని యున్నందున పైడివలెనే "నేటిరాత్రిచీర" సంచకరముగా భావించవలసియున్నది.

వేశ్యమాతకు జెందిడివానిలో రెంటి నిట దెలిపెదను. వృద్ధవేశ్యల వెజ్జనీటికై నిచ్చుకానుక ముంతవాటు విటుడురాగానే యాతని తలనుంచి పాదములవరకు రెండుచేతులతో తీసి తలపై నెటికలు విరుచుకొన్న పాదదక్షిణ ముట్టెనిది.

వేశ్యలతివైభవముగా జరుపుకొనెడి పండుగ శరత్కాలమున వచ్చు లక్ష్మీదేవి పండుగయని వైజయంతి విలాసములోగలదు. భాగవతమున శరదృతు వర్ణనలో

క. వాజుల నీరాజనములు
రాజుల జయగమనములును రాజితలక్ష్మీ
పూజలు దేవోత్సవములు
రాజిల్లెను జగతియందు రాజకులేంద్రా!

యిట్టివర్ణనే సింహాసనద్వాత్రింశికలోనను గలదు. గుజరాతుప్రాంతములో దీపావళిప్రాంతమున లక్ష్మీపూజలు చేసెదరు. ఈపండుగకై విటులు నానాబాధలుపడి గొట్టెలు, కోకలు, చిల్లరవెచ్చసచ్చెములు, మధ్యము మొదలగునవి సమకూర్చెదరు. పొట్టేలు సమర్పించుకొనుట బసవపురాణమందలి కిన్నరబ్రహ్మయ్య కథలోనున్నది. లక్ష్మీదేవి పండుగయని వేరేగాని ఆరోజున దుర్గాపూజలు వేశ్యలుచేసి బలులిచ్చి మధ్యమానెడివారు. లక్ష్మీదేవిపండుగ యాశ్వయుజశుద్ధదశమి(విజయదశమి) నాడగునని నెల్లూరుజిల్లా శాసనములలో నొకటైన (N. D. 1-A-29) కామిరెడ్డి పాడుగ్రామదేవత దుర్గమ్మగుడియందుగల శిలాశాసనమునుబట్టి తెలియగలదు. (శాసనపాఠముస్వస్తిశ్రీ మన్మహామండలేశ్వర నానెదేవ మహారాజులు నెల్లూరను సకలసామ్రాజ్యము జేయుచుండి సుఖసంకథావినోదంబుల రాజ్యంబుచేయుచుండగా రాజునకు నిజభృత్యుండైన హదపమునులుంక్క రాజు సుఖానుండు శ్రీజయాభ్యుదయ శకవర్షంబులు ౧౧౯౭ నేటి యువసంవత్సరమున ఆశ్వయుజ శుద్ధ ౧౦ లు ఆదివారమున మహాలక్ష్మీదేవి పండువునం దనకు పుణ్యాంబుగా దుర్గాపరమేశ్వరికి నైవేద్యంబునకు తం. . .ని కిరువది. . .తమ. . . వాలు. . . . .పూర్వకమున స్వామికిని ననుయూరిప్రభువులు దుర్గయందు దీనియి తమరెడ్డి మారతో యథాశా పూర్వకముచేసిరి. ఇదమఱపు ఆచంద్రార్కస్థాయిగా జెల్లించువారు. ఇదమఱపునకు

నెవ్వరు విఘ్నముడలంచినను గంగకతులితం గపిల వధించిన పాపం బోవువారు) లోపభూయిష్టమైనను నీశాసనము విజయదశమినే మహాలక్ష్మిపండుగయని ఒరగెడివనియు నారోజుదుర్గకు బూజలు సేయుట యాచారమనియు తెలియజేయుచున్నది. నెల్లూరు ప్రాంతమందలి పోట్లపూడిలో గ్రామదేవతకు జరిపెడిపూజలే మహాలక్ష్మమ్మకు నేకకాలములో జరిపెదరు. కాని యేడాదిలో నిర్ణీతమయినదినముండదు.

వేశ్యావిషయమై యాజ్ఞవల్క్యస్మృతిలో నిట్లున్నది.

ప్రసహ్య దాస్యభిగమే దండో దశపణః స్మృతః
బహూనాం యద్యకామాసౌ చతుర్వింశతికః పృథక్
గృహీత వేతనా వేశ్యా నేచ్ఛంతీ ద్విగుణం వహేల్
అగృహీతే సమం దాప్యః ప్రయాసస్యేవ మేవచః.

పురుషసంభోగమే జీవనముదాగలదానికి శుల్కమీయక బలాత్కరించినవానికి పదిపణములు, పలువురుకూడిన నొక్కొక్కనికి వరువదినాలుగు పణములు దండనయు. మొదటశుల్కము దీసికొని యారోగ్యవతియైన పడతి విటుని నిరాకరించిన ద్విగుణీకృత శుల్కమీయవలెను. పురుషుడిచ్ఛగించనిచో నది వేశ్యకే జెందునని నారద సూక్తము.

వేశ్యమాత కూతుండ్రకు హితవుజెప్పెడితీరు కాళహస్తి మాహాత్మ్యములో నిట్లున్నది.

జడ్డునాలుక జలము రాజీవదళము
నడుసుగుమ్మరిపురువు దేహంబు గ్రొచ్చ
కాయబూడిద భోరయని కరణి విటుల
గలసియును గలియకుండంగ వలయు లలన

యిట్టి సామ్యములుగల హితబోధ వైజయంతీ విలాసములోనను గలదు. పరమయోగి విలాసములో

... ...

మురిసినగౌరమేనె ముంజలంజయును
వయసునం గడియింప వలయుగా కరుగ
వయసురమ్మనినను వచ్చునే మగుడి......

చిన్నన్న ననుకరించిన చదలువాడ మల్లన తన విప్రనారాయణ చరిత్రములో నిట్లు వ్రాసెను.

సెటకెలుదీసి యిచ్చకము నేర్చి ప్రసంగముదీసి యప్పట
ప్పటికి నుతించి మాటలను బందిరిపెట్టి నటల్ ఘటించి ము
చ్చటలెరిగించి బాస సహజంబుగ నందఱ కన్నిరూపులై
విటుల గలంచి దీయదగు విత్తము లుత్తమవారకాంతకున్.

వచ్చిపోయెడివారు వలయునర్థములు
తెచ్చియేమిచ్చినను దే తెమ్మటంచు
గోరి వేవేగగొను టెల్ల లంజ
వారికిదగవె.......నను చిన్నన్నవర్ణన యిట్టిచోట్నెంతో సహజముగా నున్నది.

శ్రీ మజ్జగద్గురవే నమః

మమ దేహి కరావలంబమ్

"హైమ"

శ్లో. శ్రీ శేషశైల శిఖరోజ్జ్వల మందిరాంత
ర్మాణిక్యరత్నరుచిరాసిత భాసమాన !
పద్మావతీ తనుపరీమళవాసితాంగ !!
శ్రీ వేంకటేశ ! మమ దేహి కరావలంబమ్. 1

శ్లో. వందారుభక్తజనరక్షణసుప్రశస్త
ప్రావీణ్యనిస్తులవిశంకట చక్రహస్త !
కారుణ్యమోహనవిలోకనలోకవంద్య !!
శ్రీ వేంకటేశ ! మమ దేహి కరావలంబమ్. 2

శ్లో. మంగామనోహరసుగంధిలదేహమోహ
వ్యామోహసంచలదచంచలమానసాబ్జ !
త్రైలోక్య మంగళశుభంకర చిద్విలాస !!
శ్రీ వేంకటేశ ! మమ దేహి కరావలంబమ్. 3

శ్లో. నీరంధ్రనిష్ఠుర దురంత మహాంతరాయ
ప్రాచుర్యజృంభణవిపాటనయుక్తియుక్త !
మానాభిమానకలితాశ్రిత పారిజాత !!
శ్రీ వేంకటేశ ! మమ దేహి కరావలంబమ్. 4

శ్లో. కాశ్మీరచందన మృగీమద సౌరభశ్రీ
సంపాదితప్రథిత భోగవిరాజమాన !
ప్రావృట్పయోధరసమంచిత కాంతికాంత !!
శ్రీ వేంకటేశ ! మమ దేహి కరావలంబమ్, 5

శ్లో. బ్రహ్మాండభారవహ వైభవరాజిరాజ
ద్బ్రహ్మాదిదైవత సదార్చన కీర్తనీయ !
మౌనీంద్రనిశ్చల నిబద్ధమనోభిరామ !!
శ్రీ వేంకటేశ! మమ దేహి కరావలంబమ్. 6

శ్లో. సాకల్యకల్యఘనివారణ సుపవీణ!
దైన్యాంధతామసవిధూత కళాధురీణ!!
దారిద్ర్యభూతపటుతాండవ కంఠపాశ!
శ్రీ వేంకటేశ! మమ దేహి కరావలంబమ్. 7

శ్లో. దుగ్ధాబ్ధినిర్మధనలబ్ధ రమాధినాథ!
అఖిలదానవవిదారణ కార్యదీక్ష!!
రాజీవలోచన! నిరంతర దర్శనీయ!!
శ్రీ వేంకటేశ! మమ దేహి కరావలంబమ్. 8

శ్లో. సామాన్యజీవన సమగ్రవికాసలక్ష్య
పవిత్రాళితాఖిల జగన్నుత! దేవదేవ!!
మందానిలోపమగుణాలయ! వేదవేద్య!!
శ్రీ వేంకటేశ! మమ దేహి కరావలంబమ్. 9

ఓం తత్సత్ శ్రీరామాయ నమః.

ఖండముల నామములు

శ్రీ నేమాని కుటుంబశర్మ.

భూగోళమున ఆసియా, ఐరోపా, ఆఫ్రికా, అమెరికా, ఆస్ట్రేలియా యను నైదు ప్రసిద్ధికెక్కిన ఖండములు గలవు. పూర్వకాలమున నాయా భూభాగముల కున్న సంస్కృతనామములే ప్రస్తుతము వాడుకలోనున్న హూణనామములుగ మార్పుచెందినట్లు తోచుచున్నది. అదెట్లన :—

1. ఆసియా :— నరపతులు, గజపతులు, అశ్వపతులనెడి మూఁడు తరగతుల నరేశ్వరులు గలరు. వారిలో చంద్రవంశజులును, దేవమీఢుని సంతతివారలు నైన "అశ్వ" యనుజాతివారు కలియుగ ప్రారంభమున పంచనదీదేశమునందుగల సింధునదియొక్క రెండు తీరముల నాక్రమించి తమ భుజబలముచే గొప్పభూభాగమును జయించి, యాభాగమునకు "అశ్వ" ఖండమని నామ ముంచిరి. తరువాత నది క్రమముగ 'అసియా' 'ఆసియా', 'ఏషియా' యనుశబ్దములుగ మారినది. కాలక్రమమున నుచ్చారణలయందలి మార్పులచే ప్రస్తుతహూణ శబ్దముగ మారియుండవచ్చును.

2. యూరప్ లేక ఐరోపా :—అసలు "సురూప" యను నదియే యురూపగ మాఱెను. సంస్కృతమున 'సు' కెంతయర్థసంజ్ఞ కలదో యాంగ్లమున 'యు' యనగా నంతయర్థముగలదు. కావున 'సురూప' యనునదియే ముందు 'యురూప' క్రిందమారి పిదప "యూరప్" 'ఐరోపా' ఖండమని పిలువఁబడుచుండెను. ఆఖండము చాలభాగము మంచుప్రదేశమగుటచే మిగుల తెల్లగా గనుపట్టును. వర్ణములయందు ధవళవర్ణము మిగుల సుందరమై మనసున కానంద మొదవును. ఆకారణమున మనవారలు దానికి 'సురూప' ఖండమని నామమొసగిరి. దానికే 'శ్వేతద్వీప'మనికూడ వాడుక.

3. ఆఫ్రికా :—అసలు సంస్కృతశబ్దము "అః+పరి+అఖ" కలసి 'అఫర్యఖ' యనునది'ఆఫ్రికా'యను హూణశబ్దముగ మారెను. అః=సూర్యరథాశ్వము; అఖ (ధా) శప్-ఆ-ఆఖగతౌ-అఙ్గతే=నడచుచున్న; పరిమార్గముగలది. అనగా సూర్యునిరథ మేమార్గముగుండ వెడలునో యామార్గము కలది కాన నాఖండమునకు ఆఫ్రికాయను పేరు ప్రసిద్ధమైయుండవచ్చును. భూమధ్యరేఖ ఆఫ్రికాఖండము మధ్య నుండి పోవుచున్నది. కర్కాట, మకర రేఖలుగూడ యీఖండముగుండా పోవుచున్నవి. సూర్యుడు కర్కాట, మకరరేఖలమధ్యనే ప్రయాణము సాగించును. దానివలననే యయనము లేర్పడుచున్నవి. భూమధ్యరేఖ, కర్కాటమకర రేఖలుగల ఖండమగుటచే దానికి ఆఫ్రికా యనుపేరు సార్థకమైనట్లు కనబడుచున్నది.

4. అమెరికా :—'అమరిక' యనుపదమునకు నివాసమున కనుకూలము. అందమని యర్థముకలదు. మంచినీటి కాకరంబులగు తటాకంబులు, నడతెగని ప్రవాహముగలిగి మండువేసవియందైన నెండిపోవనట్టి నదులు, అనేకరకములగు ఫలవృక్షములచే నొప్పి పంటలకాలవాలమైయుండి యుంటచే మిగుల వాసయోగ్యముగను, చూపునకు సుందరముగను, గనుపట్టుటంబట్టి యీఖండమునకా పేరు సమంజసముగనున్నది. అదియే 'అమెరికా' యనుపదముగ రానురాను మార్పు చెందినది. ఆఖండము దక్షిణోత్తరదిశలకు వ్యాపించియుండుటచే "దక్షిణోత్తర అమెరికా' లని పిలువఁబడుచుండెను.

5. ఆస్ట్రేలియా :—"అస్త్ర+ఆలి+అయః" యను మూఁడు పదములు గలసి "అస్త్రాల్యయః"అనునదియే క్రమముగ 'ఆస్ట్రేలియా'గ మారెను. "అయః (ధా)అనగా అయగతౌ" లేక 'గత్యాగతౌ'= వెడలి వచ్చేటటువంటి, అస్త్రః=బాణముయొక్క ఆలి=సమూహము గలవారచట నుండుటచే నాఖండమునకు 'అస్త్రాలియః'యను నామము పెట్టియుందురు. ఆస్ట్రేలియా ఖండవాసులవద్ద'బూమెరాంగు'లను నాయు

ధములుగలవు. వారు శత్రువులపై నాబాణమును బ్రయోగించినచో నది శత్రువును సంహరించి తిరిగి ప్రయోగించినవానివద్దకు బోవును. అట్టి వజ్రిజ లాఖండమున నుంటచే దానికి 'ఆస్ట్రేలియా' యనుపేరు క్రమముగ కలిగియుండవచ్చును.

పరిశీలింప ప్రస్తుతఖండనామములు పూర్వసంస్కృతి నామములనుండి కాలక్రమమున నుచ్చారణాది మార్పులచే కొలది మార్పులను చెంది వాడుకలోనికి వచ్చినవని తోచుచున్నది.

రామలింగేశ్వర శతకము

కీ. శే. వద్దిపర్తి నాగరాజు.

మ. ఘనమౌ సూకరరూపధారి యగుచుం గాంక్షించి నీపాదముల్
గనఁ బాతాళముఁ జొచ్చి కేశవుఁడు దాఁ గానంగలే కెయ్యెడన్
సనకాద్యాఖిలమౌనివందిత! శివా! సర్వేశ! యంచు న్నినున్
వినుతుల్ సేయ వికుంఠ మిచ్చితివిగావే రామలింగేశ్వరా! 24

మ. సుర లాయబ్ధిజ మౌవిషానలముచే శోషించి యోయీశ్వరా!
కరుణం జూడు మటన్నఁ దద్విషము గ్రింగ న్గర్భమం దున్నను
స్థిరలోకంబులు గ్రాగునంచు గళమందే తాల్చి రక్షింపవా
చిరకీర్తిం బొలుపొందునట్టులుగ నో శ్రీరామలింగేశ్వరా! 25

మ. కలధౌతాచలవాస! శంకర! జగత్కల్యాణచారిత్ర! ని
ర్మలతేజోవిభవాభిరామ! జగదారాధ్యా! శశాంకార్యమ
జ్వలనాక్షిత్రయభాస్కరా శుభకరా వారాశితూణీర భా
సిలు నీ పాదయుగంబు గోరెద నెదన్ శ్రీరామలింగేశ్వరా! 26

శా. కాలుం డుద్ధతి నమ్మృకండుసుతునిం గాలంబు నొందింప ను
ద్వేలంబౌ తనకోపవార్ధి నిగుడ న్దీపింప నోశర్వ! నన్
గేలిం జేయక బ్రోవుమన్న జమునిన్ సృక్కించి యత్తాపసున్
శీలం బాత్మఁ దలంచి బ్రోచితివిగా శ్రీరామలింగేశ్వరా! 27

మ. నతమందార తపంబు నీవు హిమవంతంబందు జేయంగ గో
తతి యెంతో మిము డాయ వాటివయి నుద్దామాధికాక్షప్రసా
రత జేయంగ దదగ్ని గందినపశుల్ రాజిల్లెడున్ కాపిల
త్వతతో నంచు వరం బొసంగితివిగాదా రామలింగేశ్వరా! 27

మ. నతియో శంకర! దండ మో పురహరా! నారాయణాస్త్రా మహో
న్నతిసాష్టాంగము లంజలిచ్చెద మహానందస్వరూపా! సదా
నుతి గావించుచు నీకు మ్రొక్కెదను నన్నుం బ్రోచి రక్షింపవే
శితికంఠా! గిరిజాహృదబ్జమధుపా! శ్రీరామలింగేశ్వరా! 92

శా. ఓకారుణ్యపయోధీ! యోకరటి రక్షోదగ్రశత్రుక్షయా!
యోకామాద్యరివర్గషట్కవిజయా! యోచంద్రసచ్ఛేకరా!
యోకంజేక్షణమిత్ర! భక్తవరదా! యోపార్వతీవల్లభా!
శ్రీకంఠా! కృప నన్నుఁ బ్రోవఁగదవే! శ్రీరామలింగేశ్వరా! 30

మ. నెపమెన్నన్ వల దంటి నే నికఁ దగన్ నీవాఁడ నంటిన్ సదా
కపటాత్ముండ నటంటిఁ గ్రూరుఁడఁ ననుం గాపాడుమంటిన్ భవా!
చపలాత్ముండను పాపకర్ముఁడ దురాశాబద్ధు డేనంటి నో
యి పరేశా! కృపఁ జూచి యేలుకొనవో యీ! రామలింగేశ్వరా!

శా. నీవే ధాతవు దేవసంఘములలో నే యాచకుండన్ సదా
నీవే దిక్కని మ్రొక్కుభక్తులకు నెంతే వేడ్క నే మ్రొక్కెదన్
దేవా! నాదురితం బణంచి కృప నన్ దేలించి రక్షింపవే!
శ్రీవిభ్రాజితపాదపద్మయుగళా! శ్రీరామలింగేశ్వరా! 32

శా. నీ రాజత్సతి సర్వమంగళ గదా! నీమిత్రుఁ డుద్యన్మహో
దారుం డౌ ధనదుండు గా, సఖుఁడు శ్రీదారుండుగా నొప్ప నీ
చారిత్రంబు భజించుభక్తులకు సత్సౌఖ్యంబు చేకూరదే?
శ్రీరాజార్ధకిరీటభక్తవరదా! శ్రీరామలింగేశ్వరా! 33

శా. బాలుల్ నేర్పఁగ నేరకున్న జనకుల్ బాపింతు రచ్చంగులన్
లీలన్ దద్దురితంబు లెన్నక జగన్నాథా! కృపం జూచినన్
బాపింపంగదె! దేవదేవ! యభవా! ఫాలాక్ష! విశ్వంభరా!
శ్రీలోలాంబక! భోగికంకణ! శివా! శ్రీరామలింగేశ్వరా! 34

శా. పాపారణ్యకుఠారమై సకలసంపత్సారవంతంబులై
తాపౌఘాహినుపర్ణమై విపులవేదాంతైకసంవేద్యమై
రూపింపందగియున్న నీమహిమ లీరూఢిన్ బ్రశంసింపగా
రేపున్ మాపును గోరుచుందు నెదలో శ్రీరామలింగేశ్వరా! 35

శా. నీమంత్రంబు జపించెదన్ భవహరా నీరూపు చింతించెదన్
సేమంబొప్పగ నీపదాబ్జములు సంసేవించెదన్ వేడ్కతో
వేమారున్ దగ నీచరిత్రములు నే విందున్ ననుం బ్రోవవే
శ్రీమచ్ఛంకర భక్తలోలవరదా శ్రీరామలింగేశ్వరా. 36

మ. దినము న్నీవు ప్రదోషకాలమున నెంతే వేడ్కతో నృత్యమున్
దనరంజేయగ నవ్విరించి మొదలౌ దైవంబు లచ్చోట నీ
ఘనకీర్తిం గొనియాడుచున్ శివశివా గా మారి శర్వా గజా
జినచేలా యని మ్రొక్కుచుందురు నినున్ శ్రీరామలింగేశ్వరా. 37

శా. వ్యాసుండొక్కడ విష్ణుకన్న పరదైవం బింక లేడంచు స
ద్వ్యాసంగంబున భక్తితోడ వచియింపన్ వాని బాహాయుగం
బాశక్తిన్ గుదియించవా శివ మహాహ్లాదంబుతో దేవదే
వా సర్వేశ్వర యన్న బ్రోచితివిగావా శ్రీరామలింగేశ్వరా. 38

శా. లోకాధ్యక్షుడు దక్షుడొక్కతరి వాలోకించి తా యజ్ఞమున్
నీకున్ బ్రీతి ఘటింపరానిది మహానిందాత్ముడై చేసినన్
వీకన్నాసవనంబు ద్రుంచి యతనిన్ వే శిక్షనొందించినన్
శ్రీకంఠా యని వేడ బ్రోచితివిగా శ్రీరామలింగేశ్వరా. 39

శా. నీకుం బుక్కిటబట్టు వారుణి దగన్ నిండారగా మజ్జనం
బాకల్పించుచు మాంసఖండము నయం బారంగ నైవేద్యమున్
గా కల్పించుచు బోయకన్నడు నినుం గైసేసి పూజింపగా
శ్రీకైలాసము వాని కిచ్చితివిగా శ్రీరామలింగేశ్వరా. 40

శా॥ నీ రాజద్గుణచర్యల న్నిజముగా నెన్నంగలేడచ్యుతుం
డా రాజీవభవుండునున్ త్రిదశులున్ నాకాశకేశా శివా
గోరాడ్వాహన నాతరంబె వినుతుల్ గూర్పన్ సదా నీవె నన్
శ్రీరంజిల్లెడునట్లు బ్రోవవలయున్ శ్రీరామలింగేశ్వరా. 41

శా॥ ధ్యానం బాత్మని మేషమాత్రమయినన్ ధైర్యంబుతో నెట్టిదు
ర్మానుండైన ఖలుండునైన నఘకోన్మత్తుండు దానైన యా
తనిమన్నించి

శా॥ నిన్నావాహన జేసి మానసమునన్ నిండార బూజింపుచున్
గన్నారం గనుగొంచు నీమదికి నెంతే బ్రీతి గావింపుచున్
విన్నాణంబుగ గొల్చుమానవులకున్ వేవేగ నిర్ధారుణిన్
జెన్నొందన్ సిరు లేమి యబ్బుటరుదో శ్రీరామలింగేశ్వరా. 43

శా॥ పంచాస్యాసన మిత్తు దేవ యని నిన్ బ్రార్థించి తా నాత్మలో
జంచద్భక్తిని నీదు పాదములు సంస్థాపించి త్వద్రూపమున్
ఏచంగల్గినయట్టి మానవుడొగిన్ హేలాగతి న్మించి రా
జించున్ బాతకకోటిముక్తికరుగున్ శ్రీరామలింగేశ్వరా॥ 44

శా॥ నీ కర్పించెద బాద్య మంచు మిగుల న్నేర్పొప్పుగా సన్మతిన్
జేకో శంకర భక్తరక్షణకళాశీలా యటంచు న్నరుం
డాకల్పోక్తవిధిప్రకారమున బూజాయత్తుడై యిచ్చినన్
శ్రీకంఠా కృపజూచి బ్రోచెదుకదా శ్రీరామలింగేశ్వరా॥ 45

శా॥ అర్ఘ్యం బిచ్చిన దేవదేవ యని నిన్నాసక్తి బూజించుచున్
దీర్ఘక్రోధమడైనవా డయిన నిన్ గీర్తించి సద్భక్తితో
దైర్ఘ్యం బొప్పగ సాగి మ్రొక్క నరుదందన్ వాని రక్షించునీ
దైర్ఘ్యం బైనకటాక్షవీక్షణమె కాదా రామలింగేశ్వరా॥ 46

శా॥ దేవా యాచమనంబు నీ కొసగెదన్ దిక్పాలకాభీష్టదా
వేవేగన్ గరుణించు మంచు వినుతుల్ వేసేయుపుణ్యాత్ములన్
గావన్ బ్రోవను కర్తవై జగములన్ గాపాడుచున్నట్టి నిన్
సేవింతున్ నను బ్రోవు వేడ్క లలరన్ శ్రీరామలింగేశ్వరా॥ 47

శ్రీరామాయ నమః.

అనౌచితి

"ముక్కంటి"

ప్రవర్ధమానకవి యొకఁ డుద్దాలకునిగాథను పద్యములలో వ్రాయుచు నామహర్షి శిఖను గర్భవతి చనుమొనతో నుపమించినాఁడు; అది కాళిదాసుని దీపశిఖకు దీటైన దని యాతనితలంపు కాఁబోలు !! అట్లనాలోచితముగ వ్రాయుటలో నౌచితి యేమున్నది? అనౌచితి కాటపట్టయిన కవిత ఛందస్సుందరమైనను వ్యాకరణపాండిత్యప్రకర్షాన్వితమైనను మనోహరాలంకారవిభాసురమైనను సదుదాత్తకథామధురమైనను నిరుపమవర్ణనాకరమైనను దాని నెవఁ డాస్వాదించి మోదింపఁగలఁడు? ఔచిత్యహీనమైనకావ్యము సుగుణము లెన్ని కలిగియున్నను పఠనయోగ్యము కా దని, యది నిర్జీవసుందరీమణివంటి దని లాక్షణికుల యభిప్రాయము. సభ్యత నెఱిఁగినసాహిత్యాభిమాను లందఱినిశ్చితాభిప్రాయము నిదియే! కావుననే సకలవిద్యాసనాథుఁడగు శ్రీనాథుఁడు శృంగారనైషధమున "ఔచిత్యం బాచరించియు నవౌచిత్యంబు పరిహరించియు" నని వ్రాసికొనినాఁడు. ఎట్టిదోసమునైనను సహింపవచ్చునుగాని యనౌచిత్యదోషమునుమాత్రము సైరింపఁగూడదు. సమాజము నమలినాదర్శములతో నకుటిలమార్గమున నడిపింపఁగలిగినది సాహిత్యము. పాక్షికబుద్ధిని వర్జించి కించిత్కాఠిన్యము మాని యందలిదోషములను నిశితముగఁ బరిశీలించి ఖండింపఁగలవారు పండితులు. ఈ సముచితకార్యము సర్వసమ్మతముగ నేనాఁ డారంభింపఁబడునో యానాఁడు మనభాషాసంపద కళంకరహితమై కళాపరిపూర్ణమై ప్రపంచభాషలలో తలమానిక మగును.

దోషములం దగ్రగణ్యమైన యీ యనౌచిత్యదోషపిశాచము సుప్రసిద్ధాంధ్రమహాకావ్యప్రబంధములలో స్వైరవిహారము గావించినది. ఆయా గ్రంథములను నిర్దాక్షిణ్యముగ శోధించి దానిని గుర్తించి పరిహరించుట యుక్తము.

నన్నెచోడదేవుఁడు

క్రీ. శే. 1130-50 ప్రాంతమున నన్నయకుఁ బిమ్మట తిక్కనకుఁ బూర్వము జీవించి సారస్వతసేవ సల్పినవాఁ డని విమర్శకులలో నత్యధికసంఖ్యాకులచే విశ్వసింపఁబడుచున్న యీతఁడు మొదటి యాంధ్ర కుమారసంభవమును స్వతంత్రముగ రచించి ఖ్యాతిఁ గన్నవాఁడు. టెంకణాదిత్యుఁడు, కవిరాజశిఖామణి యనుబిరుదములు పొందినవాఁడు. వీరశైవుఁడు. తనగురుదేవుఁ డగు జంగమమల్లికార్జునునకుఁ గైలాసవాసి యగుపరమశివునకు నభేదము గల్పించి మురిసినమహాభక్తుఁడు. ఈతఁడు వ్రాసిన కుమారసంభవమహాకావ్యము నాఁటినుండి నేటివఱకు పలువురు విద్వత్కవివతంసులచే శ్లాఘింపఁబడినది. ముఖ్యముగా వీరశైవు లగుపండితులకు గవులకు విమర్శకులకు నీతనినామము పంచాక్షరివంటిది. ఈతని కావ్యము సాక్షాచ్ఛివసందర్శనమే !!

"దేశిమార్గపద్ధతులను దేశీయములుగా నొనర్చి మహాకావ్యలక్షణములను దెలిపి, యాంధ్రవాఙ్మయమున ప్రత్యేకవిశిష్టత బడసిన ప్రబంధవాఙ్మయమునకు శ్రీకారము చుట్టినకవిరాజశిఖామణి నన్నెచోడకవి" యని వావిళ్ల వారిచే 1953 లో ప్రకటింపబడిన కుమారసంభవపీఠికలో శ్రీనిడుదవోలు వేంకటరావుగారు ప్రశంసించిరి. స్పృహణీయ మైన యీ పొగడ్తను కాదని వాదించుటకు ప్రయత్నించువా రెందఱు ? కా దనినంతమాత్రమున ముగియుట కిది సాధారణ మైన కార్యమా ? కర్త కవిరాజశిఖామణి. కావ్యము "వాగర్థా వివ సంపృక్తౌ వాగర్థప్రతిపత్తయే జగతః పితరౌ వందే పార్వతీపరమేశ్వరౌ" యని మహాకవికాళిదాసునిచే నుతింపఁబడిన యాదిదంపతుల పరిణయవృత్తాంతముతో నిండిన లోకోత్తర రమణీయతాప్రతిపాదకకుమారసంభవము. అందుచేతనే యీ కావ్యరత్నమును దోషజ్ఞదృష్టితో పరామర్శింపక కేవలము గుణజ్ఞదృక్పథము నవలంబించి శ్రీ నిడుదవోలు వేంకటరావుగారు నన్నెచోడుని ప్రతిభావ్యుత్పత్తులు నసమానము లని

భూషించి పఠితల నానందింపు డని కోరినారు. వారికోరిక ప్రాచీనకవి త్వాభిలాషుల కనుసరణీయమే. కాని కవిరాజశిఖామణి నిర్మాణించిన మహోత్తమకుమారసంభవమును పఠించుచున్నప్పు డక్కడక్కడ దుర్నిమిత్తములవలె తోఁచు నధికప్రసంగములు నపస్తుతవర్ణనములు ననౌచిత్యపరిపూర్ణ పాత్రపోషణము నేపాఠకుని బాధింపకుండును? తిక్కనాదికవీంద్రులకు మార్గదర్శకుఁడైనయీతఁ డిట్టితప్పులను చేయునా? చేయఁదగునా? అయిన నీ శ్రవణకఠోరము లైనదోషములు కావ్యగర్భమున నెట్టు లెందులకు దాఁగియున్నవి?

నిరక్షరాస్యులకుఁ బామరులకుఁగూడ జుగుప్స గలిగింపఁగల యీ సన్నివేశము నించుక సూక్ష్మదృష్టితోఁ బరికింపుఁడు. పార్వతి తపస్సు జేసినది. శివుఁ డామె దీక్షాదక్షతకు సంతోషించి సాక్షాత్కరించి మెప్పించినాఁడు. గిరిజను పెండ్లాడుటకు నిర్ణయించుకొని సప్తర్షులను రావించి తననిశ్చయము నెఱిఁగించినాఁడు. సప్తర్షులు హిమవంతుని దర్శించి పరమేశ్వరునకు బార్వతి నిచ్చి వివాహము గావింపుమని కోరినారు. శీతభూధరనేత హర్షముతో నంగీకరించి పుత్త్రికను మహర్షులకు జూపించినాఁడు. వా రామెసౌందర్యము నాకళించుకొని దీవించి తిరిగివచ్చిరి.

—"హరిపరమేష్ఠిపురందరాధీశ్వరుం డైనపరమేశ్వరునకు నగజ సమస్తప్రశస్తలక్షణలక్షితాంగోపాంగవిశేషంబులు వర్ణించి వెండియు (అష్టమాశ్వాసము, 4.)

సమస్తప్రశస్తలక్షణలక్షితము లైన పార్వతియంగములు నుపాంగములు తద్విశేషములు నిశితపరిశీలనము సలిపినవా రగుటవే నెచ్చటను తడవుకొనక శ్రవణ పేయ మగునట్టు లీశ్వరునిసమక్షమున వర్ణించి రనఁగా హిమగిరిరాజతనయ శరీరమునందలి సర్వరహస్యములను పుట్టుమచ్చలను గూడ శర్వునకుఁ దెలియఁజెప్పిరి. బళిరా! నన్నెచోడదేవమహాకవీ! తావకలేఖిని సర్వజ్ఞము !!

అనావిద్ధరత్నమువంటి యువను, జగత్పిత యగుశంకరుని భార్య యై జగన్మాత కాఁబోవు పరమపవిత్రమానవతిని సర్వమంగళ యని భవిష్యత్తున స్తవింపఁబడఁగల సద్వర్తనాంచితను తపోవ్యాపారనియమబద్ధులు, సకలశ్రుతిస్మృతివేత్తలు ధార్మికులు, సత్యసంధులు త్రిలోకీపూజ్యులు నగుమహర్షులు హద్దుల నతిక్రమించి వర్ణించి రనుట క్షంతవ్యము కాదు. పోనిండు ఏమనివర్ణించిరో వ్రాయలేదు కావున నీయపరాధము క్షంతవ్యమే కావచ్చును. కాని యంతటితో నన్నిచోడుఁడీయసభ్యతకు స్వస్తి చెప్పలేదు. పార్వతియొక్క మేనిసొబగును మహర్షులు వాచించుచుండఁగా లభించును దేకము శూలపాణి యొక్కఁడే యనూభవించిన బాగుగనుండ దని యీయసహ్యమానసికవ్యాధిని పాఠకులకు శ్రోతలకుగూడ ప్రసాదింపవలె నని యెంచి వెండియు నని వచనమును ముగించినాఁడు. ఎంతసదుద్దేశము ? పదునాలుగుపద్యములలో మరల జగదీశ్వరికుచములను, జఘనమును, తొడలను స్పృశించి పరవశించినాఁడు.

క. నెఱి గలుగునాఁడు నాఁటికి
నుఱి గడవగ బెరుఁగుజఘనకుచకచభరముల్
సిఱుఁదొడలు నడుము నఱ్ఱును
విఱిగెడినో యనుచు గిరిజ వెఱచుచు నడచున్.

(అష్టమాశ్వాసము, 7 వ పద్యము)

సీ. —— —— ——
తే. తావి పొంపిరివోవు నెత్తమ్మివలన
వెలయుకంపారి తెమ్మెర లీఁచునట్లు
కమ్మవాతెఱవాసన గలసి కలయ
పొదుముట్టుచు నూర్పులు సుడియుచుండు. (9 వ పద్యము)

కన్యార్థులై చనినపెద్దమనుజులు కన్య సౌందర్యవతి యా కాదా యని పరిశీలింతురు. నిజమే ! కాని యింత పచ్చిగా జఘనవిస్తృతి,

కుచసౌభాగ్యము త్రాసులో నుంచి తూచునట్లు తిలకింపరు. అట్లు పరీక్షించువారు గౌరవనీయులు కారు. కామాంధులు. ఆసీతికి దిగజారిన నన్నెచోడుని సప్తర్షులకు గిరిజ మందగమనమునకు కారణమవగత మైనది. యౌవనసంపదవలన నగజ జఘనకుచకచభరములు పెరిగిన వఁట. ఆ భారము సైరింపఁజాలనితోడలు నడుము నట్టు విఱుగునేమో యనుభీతితో నామె మెల్లగ నడచునఁట! ఉత్ప్రేక్షించుటకు కవిరాజశిఖామణి మునుల కింతకంటె మంచిఘణితి గోచరింపలేదు. మితభాషు లగుసప్తర్షులు వాచాలురై యలంకారములు పొదిగి మాటాడుటగూడ నభ్యసించి చతురు లైనారు. అంతే కాదు. పార్వతి కమ్మనా తెఱవాసన, దానితో గలసి సోడుముట్టుచు నుడియుచుండు నూర్పులు నాఘ్రాణించినారు. పరిమళకలిత మైన నెత్తమ్మినలస కంపును పోగొట్టుకొని పీచుతెమ్మెరలతో నామెయూర్పులను పోల్చి చెప్పిన ఋషులమనసులు నిశ్చలము లని యెవ్వ రనఁగలరు? ఇంక పరమేశ్వరుఁడు పార్వతి యూర్పులనుగూర్చి శంకింప నవసరము లేదు.అవి సువాసనా విభాసురము లని సప్తర్షులు నిర్ధరించిరికదా !!

క. త్ర్యంబక ! నగసుతనిబిడకు
చంబులపోలు పెన్న మాకు శక్యమె ? నీడెం
దంబునకు వచ్చునట్టె భ్రు
వంబుగ వేయోండు దగినవర్ణన గలదే ? (14 వ పద్యము)

కం. —

———

ధరణీధరవరనందన
గురుజఘనవిశేష మొరులకోలదియె పొగడన్ ? (15 వ పద్యము(

"శీతగిరీశ్వరుపాలి కేఁగి మత్పరిణయకార్య మోజగొనఁ బల్కి రయంబున రండు గ్రిమ్మఱన్" (సప్తమాశ్వాసము, 84); మహేశ్వరు

నానతి యిది. అంతియే కాని నాకు భార్య కాఁబోవుగారిని చూచి యామె సౌందర్యమును శీలించి యావగలాడి తనువునందలి ప్రత్యణువును శోధించి పరిమాణములు నిర్ణయించి వచ్చి నాకు విన్నవింపుఁడనలేదు. శివునాజ్ఞకు సంబంధించనివిషయములనుగూడ సేకరించుకొని వచ్చిన మహర్షుల సమయస్ఫూర్తి యనంతము.

నగసుతనిబిడకుచంబులపొలుపు నెన్నుటకు మేము చాల మని వాకొనుట యెందులకు? ఆపొలుపు దెలుపుఁడని ధూర్జటి డర్థించినాఁడా? లేదు. "సింధురకుంభాలసయానపూర్ణకుచ"యని తొలుత వక్కాణించినారు. మరల గౌరీకుచకుంతలవక్త్రము లిట్టులొప్పు నని నుడివినారు? సంతృప్తి ఘటిల్ల లేదు. వీఁగారుచనుఁగవవ్రేఁగున నని మఱియొకసారి కుచప్రశంస జేసినారు." ప్రణయాతిశయమునఁ బాయనిజక్కవకవయు నెన్నలిసన్నఁగవయుఁగవయొ యనఁగఁ జనుకట్టుగిరిజ కమరు" నని శ్లాఘించినారు. "తనుమధ్య మోవ దీగురుఘనకుచభారంబు దాల్పఁగా" నని నూఁగారుదీఁగ గుఱించి పలుకుచు వాపోయినారు. సమస్తవ్యసనపరాఙ్ముఖులైనమహర్షుల కీకండూతి యేల? ఇక నెన్నిమాఱులు కుచశబ్దస్మరణము పచరించిన నది నశించును? నన్నెచోడునకే తెలియదు! మన కెట్లు తెలియును? త్ర్యంబకపదప్రయోగముచే నీపద్య మెంతశోభావిహీనమైనదో చదువరులే యూహింపఁగలరు.

ధరణీధరవరనందన గురుజఘనవిశేషము పొగడుట కొరులకొలఁదియె యని నీరసింపవలసిన యావశ్యకత మహర్షులకు లేదు. పార్వతిపిఱుఁదుల వైశాల్యము నరయవలసినవాఁ డీశ్వరుఁడు. ఆబాధ యేదో యతఁడే పడును. ఇంతయైనపిదప నింకను లౌల్యమును విడనాడనేరక మునులు, మఱియొకపరి నగజసమస్తప్రశస్తలక్షణలక్షితాంగోపాంగవిశేషంబులు వాక్రుచ్చిరి. గమనింపుఁడు.

సీ. అలికేశిలక్తపాదల పాదతలములు
నమృతాంశుముఖశుక్తి కాంఘ్రియుగముఁ
గంబుకంధరబ్రీహి గర్భాభజంఘలు
బిసహస్తరంభోరులసితరుచియుఁ
బూర్ణకుంభస్తన పులిననితంబంబు
హరిమధ్యవేది మధ్యాభినుతియుఁ
గుంభికుంభనితంబ కోకస్తనంబులు
కరభోరుమృదులతాకరయుగంబుఁ
ఆ. వె. గామశరధి జానుకర్మికకంఠంబును
గమఠపాద వికచకమలముఖముఁ
బల్లవాంఘ్రితలసుబర్హిణాలకములు
నజునకైనఁ బొగడ నరిదిగాదె ?

(18 వ పద్యము)

అజుఁడైనను పొగడుట కశక్తుఁడని నిర్ధారించినారు. అప్పు డాయజుఁ డెక్కడ నున్నాఁడు? అక్కడే యున్నాఁడు. అక్కడున్నవాఁ డాతఁ డొక్కఁడే కాఁడు. హరిసురపనిలింపాసురనరాహిపతుఁ లెల్లరు నాసభయందున్నారు. ఆ మహాస్థానమునం" దపర్ణారూపవర్ణనాకర్ణన దత్తకర్ణుం" డైనపశుపతి మన సెటింగి సప్తర్షులింతమధురముగ మనోజ్ఞముగ బ్రహ్మ విష్ణువు వాసవుఁడు మున్నగుమహోన్నతు లాలకించు చుండ నుమావయవవిస్ఫూర్తి వెల్లడించుటలో నౌచిత్య మెంతయున్న దో యేమున్నదో సంస్కారవంతు లరయఁగలరు. ఆవేశమునకు లోఁ బడినప్పు డిట్టియుత్పాతములే యుప్పటిల్లును. నన్నెచోడుఁ డిట్లు జుగుప్సాకరముగ పార్వతీయావనము విశృంఖలనైపుణితో వర్ణించు టిది మొదటిసారి కాదు.

తృతీయాశ్వాసమున 42 నుండి 78 వఱకు (ముప్పదియేడు గద్య పద్యములలో) శక్తిస్వరూపిణి యైనగిరిజ సర్వాంగములను వర్ణించి

వర్ణించి వదలినాఁడు. స్మరమందిరమును, బాహుమూలములను గూడ ప్రస్తావించినాఁడు.

క. స్మరమందిరమ్ము శోభా
కరముగ మెఱుఁగారుపసిఁడికంబము లనఁగాఁ
గర మొప్పనగతనూజకుఁ
గరభోరులు వొలుచు మదసకరికరలీలన్.

(ఆ, 3; ప, 48.)

క. కేళీవర్మము లన రతి
కేళీసదనంబు లనఁగఁ గింశుకకళికా
మూలము లనఁ గామలతా
మూలము లన గౌరిబాహుమూలము లమరున్.

(ఆ, 3; ప, 55.)

కవి చెప్పుచున్నాఁడు కనుక, నాయికాసౌందర్యమునం దవియును చేరియున్నవే కనుక సహింపవచ్చు నని కొందఱివాదము. దీని నామోదించి యచ్చట నౌచిత్య మున్న దని భావించినను, మునులు పవిత్ర సభాంగణమున నాయకునితో నాయికనుగూర్చి యింత నికృష్టముగ చెప్పుటలో ననౌచితియే స్ఫురించుచున్న దని సిద్ధాంతీకరింపక తప్పదు. కవిరాజశిఖామణి కవనమునం దెంతప్రీతి భక్తియున్నను నీ సన్నివేశమును సమర్థింపలేము. ఏవిధమో కుతార్కాణములు చూపి సమర్థింప యత్నించుట శశవిషాణము సాధింప శ్రమించుటయే యగును.

అతిహేయ మగు నిట్టియనౌచితి యీ ఘట్టమున నెందులకు సంభవించినదో యాలోచింపవలెను. కవి యశక్తుఁడా? మూఢుఁడా? శాస్త్రజ్ఞానము లేనివాఁడా? ఔచిత్యానౌచిత్యముల తారతమ్యము గుర్తింపఁజాలని మందబుద్ధియా? కాఁడు. గొప్ప పండితకవి. సదాచార సంపన్నుఁడు. శివపూజాధురంధరుఁడు. లోకజ్ఞుఁడు. మహారాజు. కవిత్వ మర్యాదల నామూలచూడముగ శోధించి సంగ్రహించినప్రోడ. మనో

హార మైననూతనరీతిని కనుఁగొని యర్వాచీనులకు పథిబంధఘోరణి నందించిన స్వతంత్రుఁడు. అయిన నిదెట్లు సంధిల్లినది? ఈ పద్యములు నన్నెచోడునివి కాకపోవచ్చును. ఎవరో మహానుభావులు పరోపకార పారీణులు తమ ప్రావీణ్యమును వెలార్చి రచించి యిందు జేర్చియుండ వచ్చును. ఏమైయుండునో నిర్ణయింపవలసినబాధ్యత విమర్శకాగ్రేసరు లగుపండితప్రకాండులది. ఈ పద్యరత్నముల కర్త నన్నెచోడుఁడు కాఁడని తేలినచో వెంటనే కుమారసంభవకావ్యమునుండి వానిని తొలఁగించి పునర్ముద్రించుట వివేకవంతులలక్షణము. కవిరాజశిఖామణి వే మైనచో ప్రాచీనకవులలోని కొందఱి యసభ్యశృంగారకవిత్వమును తీవ్రముగ నిందించుచున్న నవీనాంధ్రసారస్వత పత్రికలోకమున నాతని కావ్యమణికాంతి హీనమై మూలఁ బడుట తథ్యము.

ఈ సందర్భమున కవికులగురు వగు కాళిదాసుని కవిసార్వభౌముఁ డగు శ్రీనాథుని స్మరించుటయం దనౌచితిః యావంతయు నుండదు.

శ్లో. తే హిమాలయ మామన్త్ర్య పునః ప్రాప్య చ శూలినం
సిద్ధం చాస్మై నివేద్యార్థం తద్విసృష్టాః ఖముద్యయుః.

(6 వ సర్గ, 94]

"మునులును వినిశ్చితకార్యులై వివాహతిథి నేటికి నాలవనాఁడని ముహూర్తనిశ్చయంబు సేసి సారుంధతీకులై హిమాచలంబు నామంత్రించి చని సిద్ధం బైనకార్యార్థంబు విన్నవించి యమ్మహాదేవుం డనుప నిజస్థానంబుల కరిగిరి."

(హరవిలాసము, 4 వ యాశ్వాసము 72)

శృంగారనాయికలు

శ్రీ కాళరపర్తి కృష్ణశాస్త్రి

(5) "ఖండిత"

శ్లో॥ నీత్వాన్యత్రి నిశాం ప్రాత రాగతే ప్రాణవల్లభే
అన్యాసంభోగచిహ్నైస్తు కుపితా ఖండితా మతా॥
(ప్రతాపరుద్రీయము)

రాగము:- గంభీరనాట— తాళము:- ఆది

పల్లవి :— తెలిసికొన్నానురా-నే (పలు)
పలుకులేల? యల చెలిని గలిసి తని॥ తెలి।

అ.ప :— నిలుకడం గనని-నీదుచూపులే
తెలిపె నీదు నీ-తిలేనట్టిపని॥ తెలి।

చ :—దారిదప్పి యిటు-దయచేసితివా।
తీరు నీవలచు-వార లీయెడల
సారెసారె కిటు-జాలిగాలిల గనె
డారా! పో పోర-యచటికే శఠుడ!॥ తెలి।

(6) "ప్రోషిత భర్తృక"

శ్లో. దేశాంతరగతే కాంతే ఖిన్నా ప్రోషితభర్తృకా॥
(ప్రతాపరుద్రీయము)

రాగము :— తాళం :—చతురశ్రగతి

ప॥ పరదేశంబుల-బడియుండిన నీ
గరిత యింక నే-గతి బ్రిదుకునురా॥ పర।

అ. ప॥ కరవుదీర నిం-కను సరిగా మన
మురిపెపు బ్రేమల-విరజిమ్మితిమా
అరసడలిన ల-జ్జావేశములో
కొరతయె నామెస-కురితాప్రి డాయెర॥ పర।

చ॥ కనుక నీ రొలుక-గా దుఃఖించుచు
ననపాన్పున శ్రిమ-మున గనుమోడుప
వనిత యొక తెతన-వలలో వైచుక
మన యనుబంధము-మాట నీకు దల
పునకు రానీక-ముడిని వైచె చెం
గునకు ని న్ననుచు-కనియొక కల నె
మ్మనసు చివుక్కు-రు-మన దుర్లి పడితి
గనిన పాడుకల-కై కలగెద నెద॥ పర।

::::::::::::::::::::

(7) "ప్రివత్స్యత్పతిక"

"పతి రద్రిమక్షణే దేశాంతరం యాస్య త్యేవ సా ప్రవత్స్యత్పతికా"
(రసమంజరీ)

రాగము :—సారంగ—తాళము:—రూపకము

ప॥ పతివియోగజలధి నే
గతి తరింపగలనె చెలీ!॥ పతి।

అ. ప॥ బతిమాలితి గాని నా-పలుకు చెవిని బెట్టకుండ
నతిశీఘ్రముగాను నే-నరుగవలయు ననుచు బలికె॥ పతి।

చ॥ తేటతేనె లొలుకుపలుకు-తీరు లరసి మురిసిపోతి
మాటలేల!జగతిలోన-మగవారల ప్రేమగతులు
నీటిపై నవ్రాతలనుచు-నేటి కెరుకపడియె నమ్మ
ఏటి కింక నే గీచిన-గీటు దాట డనుకొంటిని॥ పతి।

oooooooooooo

(8) "అభిసారిక"

శ్లో. "కాంతాభిసరణోద్యుక్తా స్మరార్తా సా భిసారికా"

(ప్రతాపరుద్రీయము)

రాగము:— —తాళము:— మిశ్రజాతి

ప॥ నీ నామము నె-ధ్యానింపుచును
నే నీ రేయి-ని జేరితిని॥ నీ॥

అ. ప॥ పోనీ కాపురంబైన కా
నీ నెత్తిబడనీ నింద లీ::::::::::::
మానం బేలరా నీయురము
పై నన్నుంచి భయ ముడుపరా॥ నీ॥

చ॥ ఇరుకుసందుల బడి నడచి వెన్
దిరిగి మఱిమఱి యరసి కొనుచును
పిరికితనమున నాడునీడనె
బరికించి మది జల్లుజల్లన
సరిజేసి క్రమ్మర ధైర్యమును
పరమేశ్వరునిపై భరము నిడి
త్వరితంబుగా తడబడ నడక
లరుదెంచుచుం గర మెడదలో॥ నీ॥

శ్లోకాంధ్రీకరణ సమస్యా పూరణములు

1. శ్రీ కార్తికేయగారు—ఆంధ్రసాహితీ పరిచారసభ-
పశ్చిమబెంగాల్.

1. మ. నిలయంబా? యవరోధశూన్యము గదా!
నిమ్నోన్నత స్థానమేన్
జలమా? పల్వలకశ్మలంబెగద! కు
బ్జాకాచ్ఛనీరం బాకో
చెలువుండో? నరపాలుఁ డౌనె మహిషీ
శ్రీ సంజ్ఞ నీ వొందినన్
గులుకేలా? మది నెవ్వ నీకుఁ బశువా!
కొండంత గర్వంబటే॥

(2) తే. గీ. కలివశంబున నల వియోగపరిచండ
వహ్నిగూలిన తనయుండు వగపుగాక
నెఱవు శారదపూర్ణిమ నిండుచంద
మామ నీక్షించి కడుదూరె భీమతనయ.

2. శ్రీ పరిణవశ్రీగారు— కలకత్తా

1. వసతి దుర్గమొకో! రాణివాస మేది?
జలము కుబ్జకా సవమె? పల్వలమలినము
మహిషి వనిపించుకొన్న నీ మగడు తేడ?
ఎడదపొంగేల? పశువ! నీకింతపొగర?

2. చెనటి కలిమాయఁ బ్రియునకు దనకు నడుమ
గల వియోగాగ్ని వలపు పెందలపు సెగల
రేవు నామని పున్నమ రేయి చంద
మామ నీక్షించి కడుదూరె భీమతనయ.

3. శ్రీ కట్టా త్రిమూర్తికవిగారు—ఆంధ్రసాహితీ ప్రచారసభ-
పశ్చిమబెంగాల్.

(1) సీ. మెఱికపల్లంబుల మేరనేకాని నీ
స్థిరనివాసం బంటిపురినిఁ గాదు
ముఱికిగుంటలలోని బురదనీటనె కాని
నీదు స్నానంబు పన్నీట గాదు
గడ్డిగాదము తోడి గంజియేకాని నీ
సాపాటు భక్ష్యభోజ్యములఁ గాదు
పడిదున్నలేని సోమరిపోతె కాని నీ
మగడు మేల్గలమంది మగడుగాడు

తే. గీ. మహిషియనుపేరు గల్గిన మాత్రముననె
మిన్ను మన్నునుగానక మిడిసిపడుచు
రాణివాసపుఠీవి కారాటపడెదు
పసరమా! పక్క శివుడౌనె? భ్రాంతిగాని.

2. హంససందేశమాలించి హంసగమన
రాజహంసను నలమహారాజు వలచి
తోటదిరుగాడు తఱి నటదూరు చంద
మామ నీక్షించి కడుదూరె భీమతనయ.

4. శ్రీ "సాహిత్యవిశారద" డా॥ మల్లిబాబు (R. M. P) నరసాపురం.

1. తే. గీ. నలుని పెండ్లాడినది మొద ల్గలిగినట్టి
కష్టములగుంది పుట్టింటికడ వసించి
యుండుగోడపై జిత్తరువందు మామ
మామ నీక్షించి కడుదూరె భీమతనయ.

5. శ్రీ విశ్వనాథకవిగారు, సభాపతి- ఆంధ్రసాహిత్యప్రచారసభ,
పశ్చిమబెంగాల్.

(1) శా. నీయావాసము మెట్టసాలయగు గా
నీ, రాణివాసమ్మదే!
నీయభ్యంగము పల్లపుంబురద కా
నీ,కుబ్జకానీర మే !
నీయిష్టాభిధమాలతీమే మహిషి గా
నీ, నీమగండేలికా!
నీయాత్మన్ సత ముబ్బ దేలః పశువా!
నిర్వ్యార్యగర్వంబునన్.

(2) తే. గీ. శ్రీనలనృపాలపతి విరహానలమున
గుటిలకలీ దృష్ట్యనిలహతి గూలి సోలి
నట్టితనమెద జలిచిచ్చు పెట్టుచంద
మామ నీక్షించి కడుదూరె భీమతనయ.

6. శ్రీ బి. అప్పలస్వామిగారు- శ్రీ గణేశాంధ్రగ్రంథాలయం,
శ్రీరామపూర్- పశ్చిమబెంగాల్.

తే. గీ. ఎగుడుదిగుడుల నేలపై నెగడియున్న
పూరిపాకయె కాక నీకూరనీడ
రాణమేడయు టే? నీకు దాన మాడ
బురదపడియుల నిలిచిన మురుగునీటి
గుమ్మలుండ గులాబీల కమ్మతావి
చలువయ త్తరుపన్నీటి కొలను వేడ?
కోరవడసిన నీపెట్టు పేరు మహిషి
గాని నీపతియొడలు వంగక వరిమడి

దున్నబోని సోమరిపోతు దున్నపోతు
వుడమిఁ జేడో కో! పదిమంది కోడయడో కో!
ఆరయం బేరుగడుగొప్ప యూరుదిబ్బ
యన్నతీరున నీతీరు నున్ననీవు
జంకుగొంకుల గుఱింకక హుంకరించి
దారితెన్నుల జూడక దాటువైచి
నేల నింగినిగానక తూలి తుళ్ళి
పడెదవేలనె? పసరమా! పగులఁగొవ్వి.

(2) తే. గీ. పతి నిమథపతితో నెడ బాటుతనకు
కలుగ జేసిన దుష్కాలిం గసరువేళ
వెలిలినవ్వులన్ వలవంత వెట్టు చంద
మామ నీక్షించి కడుదూఱె భీమతనయ.

7. శ్రీ చతుర్వేదుల ప్రభాకరశాస్త్రి, యల్లాయపాలెము.

(1) సీ. మిట్టపల్లములగు కొట్టాననాసంబు
బాధగల్గింపదా! పశువ! నీకు
త్వాత్పానసీరంబు పడియలందల్పమై
కల్మషయుతమౌచు గాలిలుగాదె
మహిషినామం బొందు భాసిల్లుకతమున
నీపతియొప్పందు నృపతిగాడు
కాన దేనినిగాంచి కడు మురియుదు వీవు
యరయ నీమది నిరంతరము గర్వ

తే. గీ. నిర్భరంబౌచు వెలిగెడి నీచబుద్ధి
నిన్నుబోలుచు నొప్పెడి నీచులెవుడు
తమదు స్థితులెఱుంగక నిరంతరము గర్వ
పడుచు దుర్భరకష్టముల్ వడుదురెపుడు.

(2) తే. గీ. నలుని గుణరూపచింతన నలుపుచుండి
చిత్తమంగజవేదనా యత్తమైన
తనదు విరహంబు పెంచుచు దనరు చంద
మామ నీక్షించి కడుదూరె భీమతనయ.

8. శ్రీ ఈమని వేంకటకృష్ణశర్మ, యల్లాయపాలెము.

(1) సీ. నిమ్నోన్నతంబైన నేలయు వాసంబు
బాధాకరముగాదె పశువ నీకు
పడియలలోని నీ పానోదకంబెన్న
కలుషమై స్వల్పమై వెలయుగాదె
నృపతిత్వమా లేదు నీ భర్తకెవ్వాడు
నొందు మహిమనామ మొప్పుకతన
పైకారణము లున్నవన్న భీతియు లేక
యానందమొందెదో యల్పబుద్ధి

ఆ. వె. కనగనీదుమనము గర్వంబుతో నుండు
నెల్ల వేళలందు నిర్భరముగ
గర్వయుతులకెప్డు గలుగును నాశంబు
ఎరిగికొనుము సుంతయెఱుక గలిగి.

(2) తే. గీ, పాలసంద్రంబులోన సుప్రభవమంది
రెండవవిషంబు పోల్కిని గండుమిగిలి
విరహిజనతాపకరమగు వెల్లచంద
మామనీక్షించి కడుదూరె భీమతనయ.

9. శ్రీ పి. వి. చలపతిరావు, విద్యాప్రవీణ- పరిషత్ హైస్కూలు - పామఱ్ఱు.

1. చ. అలరుచు నీదుశాల విషమావని నంతిపురం బదెట్లగున్
కలుషితపల్వలోదకము కమ్మనిగొజ్జగి నీరెయౌనె? కే
వల మహిషీపదంబున భవత్ప్రియుడెన్న నృపాలుడౌనె యెం
దుల కిటు గర్వమందెదవు ఛీ! పశువా! నగరే బుధోత్తముల్.

(2) తే. గీ. ద్యూతమున రాజ్యసర్వస్వ మోటువడిన
కారణంబున బతివియోగంబునంది
ఒక్కరాతిరి నుదయించుచున్న కంతు
మామనీక్షించి కడుదూరె భీమతనయ.

10. కవిసుధాకర, బి. యస్. మూర్తి, B. A. C. T.
S. E. Rly—M. H. School-Khurada Road.

(1) చ. అరయుగ నీదుకోష్ఠమసమానని తోడ ననావరోధమై
వరలును పాడొనర్చెదవు పల్వలవారిని నీదునాథుడున్
నరపతిగాడు నీవభిదకునై మహిషీత్వము దాల్చినావు ని
ర్భరతరగర్వమేటికి నిరంతరమందెద వోలులాయమా!

(2) తే. గీ. కర్ణపేయమ్ముగా హేమఖగము దెల్ప
నలసమాగమ వివశాప్తి నలగిమలగి
యుండ విరహానలంబేచు నిండుచంద
మామ నీక్షించికడుదూరె భీమతనయ.

11. శ్రీ కోగంటి దుర్గా మల్లికార్జునకవి - పామఱ్ఱు.

2. తే. గీ. గురువుదగ్గర విద్యను గఱచుచుండి
గురువుసతియగు తారను గూడియుంట
యనుచితంబగు పనిగాదె యనుచుచంద
మామనీక్షించి కడుదూరె భీమతనయ.

12. శ్రీ వి. వి. జోగయ్యగారు- యలమంచిలి.

1. చ. సమతలశూన్యగోష్ఠమును సద్భవనంబనిపొంగి నీచనీ
రములను దానమాడుచును రమ్యసుగంధజలంబులందు నా
మమహిషమైన నీమగడు కాడు మహీవరిపాలకుండు గ
ర్వము నెటులన్ గడించితివి రయమునన్ వినిపించుకక్షమా !
*ఇది యతిఛందోదూరము.

2. తే. గీ. నిలువుటద్దము దీసికొని గడపన, ని
లిపి, శశిప్రతిబింబమున బలమునకొట్టు
మచెలులార యని పలువిధములచంద
మామ నీక్షించి కడుదూరె భీమతనయ.
*అర్థమగుటలేదు- దోషభూయిష్ఠము.

13. సహస్రావధాని, శ్రీరామ్ వీరబ్రహ్మకవిగారు, మచిలీపట్టణము.
2. తే. గీ. నలు వరించిన దమయంతి మలయపవను
మరుని దూషించి విరహాగ్ని గరముమ్రగ్గు
చున్నతఱి వెన్నెలలుగాయుచున్న చంద
మామ నీక్షించి కడుదూరె భీమతనయ.

వ్యాసలక్షణము-నిర్మాణాదికము

డాక్టర్. బి. వి. కుటుంబరాయశర్మ.

I లక్షణాదికము :—

ప్రధానముగ నీక్రిందివి వ్యాసలక్షణము లని కొందఱమతము:-

1. వ్యాస మొక సంగ్రహరచనము; వ్యవహారవ్యాపార నిర్వహణములయందు గలుగు విశ్రాంతివేళలలో సైతము చదువుటకు వీలుగ నుండునది. స్థూలమైన దాని తాత్పర్యము సులభముగ మన మనస్సునకు పట్టున ట్లుండవలెను.

2. వ్యాసము వాదోపవాదముల ప్రబంధముగ నుండరాదు. దాని నొకనియతికృతనియమధర్మము గలదానిగా గాని,నియమసిద్ధాంతము గలదానిగా గాని, నిర్మింపఁగూడదు. చిత్రమున కావశ్యక మగు విశదరేఖ లం దుండవలయును; విశదత్వముద్రకూడ నుండుట సమంజసము.

3. అం దొకప్రరూఢ మైనపరిపూర్ణత లేకపోయినను నొక శిల్పసమగ్రత యుండక తీరదు.

4. దాని రచనావిధానము సరళముగ నుండవలయును. అది యయత్నకృతమై స్వేచ్ఛాపూర్వక మైనసంభాషణమువలె నుండుట యుక్తము. అప్రయత్నపూర్వకముగ నది యగపడవలెను.

5. దాని శయ్యాసౌభాగ్య మాకర్షణీయముగ నుండుట ప్రశస్తము.

6. అతిచమత్కారయుతమును హాస్యజనకమును కరుణాస్ఫోరకమును నై యుండుటకూడ నావశ్యకము.

మఱి కొందఱమతమున నీదిగువ నీయఁబడినవి వ్యాసమునకు బ్రధానభూత మగు లక్షణములు :-

1. తగినంత సంగ్రహత వ్యాసము లన్నిటికిని సాధారణ లక్షణము.

2, ఈ సంగ్రహతకు సమగ్రతకూడ తోడుపడుట శ్రేష్ఠము.

3. నాతిదీర్ఘ రచన మగుటచే నిది మితిమీరిన ప్రయత్నములకు జోరాదు. అనఁగా దీనిపై మోపరానిబరువు మోపకూడదు.

4. వ్యాసములో నొక్కి వక్కాణింపఁబడు నంశములు యథా స్థానస్థితములై యుండుట ముఖ్యము.

5. తన్నుగూర్చి చదువరి కొకరక మగుపరిపూర్ణ త్వానుభూతిని గలిగించుట వ్యాసరచనాధర్మము.

6. వ్యాసమున క్రమబద్ధమును తర్కబద్ధమును నైన యొక నియతవిధానము నంగీకరింపము. ఇతర సాహిత్యప్రక్రియలకంటె నిది కొంతగ క్రమవిధానరహితము.

"మాంటేగ్" తన వ్యాసరచనలో పరంపరగా నొంటికాలితో దుముకుచున్నట్లును నుండి యుండి గంతుచున్నట్లును కప్పదాటులు వేయుచున్నట్లును దోఁచును.

ఇతరు లెవ్వరును పఠింపని వస్తువును వ్యాసీకరణమునకై తాను పఠించినప్పు డొకవరుసగాని యొక క్రమవిధానముగాని లేనిరీతిగా దానిపై భావములను ప్రతిఫలింపఁజేయుదు నని "ఎడిసన్" మహాశయుని నుడి.

కాని తర్కశాస్త్రపూర్వకముగ తమ హేతువాదములను వ్యాసములో నిబంధించు "మెకాలే" పండితునివంటివారును లేకపో లేదు.

7. అచ్చమైనవ్యాసరచనము తత్ కర్తృ వ్యక్తిత్వమునకు నభివ్యక్తి. వ్యాసములో తన్ను తానే చిత్రించుకొందు నని "మాంటేగ్" మహాశయుని పలుకు.

8. వ్యాసము గేయకవిత్వమునకువలె వ్యక్తిత్వాభివ్యక్తి సాధనము. అది ప్రధానముగ నాత్మాశ్రయము.

ఎ.సి. బెక్సన్[1] మహాశయుని మతమున వ్యాస మొకరకముగ నాత్మానుసంధానము; రచయిత తనకుఁ దాను చెప్పుకొనునట్టి దగు స్వగతమనఁదగు నొక భావస్థితి.

రచయితృ మనశ్శీలసంపదలచే వర్ణ్యవస్తువు పరిభావిత మగుట యనునది యచ్చమైన వ్యాసరచనలో కేంద్రస్థితి వహించునట్టి ప్రధాన విషయము. ఇది హడ్సన్[2] పండితుని యుద్దేశము. దీనినే యాతఁ డిట్లు వివరించినాఁడు :-

మునుముందుగ మనము రచయితృవ్యక్తిత్వమును దృష్టిపథమును బరిగణింపనగును. అతని వ్యక్తిగతగుణగణములును నతఁడు చేయుజీవితవ్యాఖ్యయు గమనార్హములు. అతని భావక్రమవికాసము నుగూడ మన మనుసరింపవలయును. వ్యాసవస్తువిన్యాసవిధానము నందే యేయంశములపై నాతఁడు దృష్టి కేంద్రీకరించెనో కూడ మనము గమనింపవలెను. వ్యాసరచనాగంగమున తనభావముల నాతఁ డెట్లు ప్రవేశపెట్టెనో; యెట్లు వాని నమర్చి, పరిశీలించి పరిష్కరించి, పరిణత మొనర్చెనో గ్రహించుటకూడ మన విధాయకము. వ్యాసవస్తువు నుపసర్పించుచు దానిని బ్రదర్శించుటకుఁ జెప్పనుపోద్ఘాతము నందును, చేయు వ్యాఖ్యానమునందును, జూపు నుపపత్తులయందును మన మాతని కళానైపుణ్యమును బరీక్షింపనగును. పైఁ జెప్పిన వీనిని బట్టియే యాతని రచనకు సార్థకత నిర్ణయము కాఁగలదు. వ్యాసమునకుఁ గూర్పఁబడిన శయ్యా (శైలి) సౌభాగ్యమును బరామర్శించుట విమర్శకుని కట్టకడపటి ధర్మము. ఏలన, శయ్యారచనలలో సుదృఢమైన వ్యక్తిగతతత్త్వ మిమిడి యుండును. వ్యక్తిత్వస్పర్శవ్యాసమునకుఁ బ్రాణభూతము.

9. వ్యాస మాఖ్యానసిద్ధాంతగ్రంథముల వంటిది కాదు. అది యొక చిత్రిణము. సంగ్రహరూపము గల దగుటచే నది యేవిషయమునుగాని యెద మిత్థ మని నిర్ణయింపఁజాలదు.

1. A. C. Bexson; 2. Hudson;

10. భావతూలికలను చిందరవందరగ విరజిమ్ముట వ్యాస మనిపించుకొనదు. అది యేకైకభావమున కొక కళాసమన్విత మైన వికాసము. "ల్యాంబ్"[3] మహనీయునివంటి వ్యాసకర్తలు కొందఱివిషయమున కపవాదము పఠింతురుగాక!

11. వ్యాసకర్త తన యుద్దేశము నే యనుసరింపవలె నని పాఠకుని నిర్బంధింపఁడు. కాంతాసమ్మితముగ బోధించుటయే కాని వాదబలము చూపుట యాతనిమతము కాదు.

12. వ్యాసకర్త రసభావములను ప్రేరేచునే కాని బుద్ధి నుస్సురుస్సు రనిపింపఁడు.

13. పుష్పమువలె వ్యాసము తన నూతనశోభావికాసముచే పఠిత నాకర్షింపవలెను.

"తన రచనావిధానముచే పాఠకుల కాహ్లాదము గొలుపవలె ననుటకు మించి యెక్కువగ వ్యాసమునుండి యేప్రయోజనమును మన మపేక్షింపరాదు. మనకు మన పరిసరములను గూర్చిన యించుకజిజ్ఞాస గలిగించుటకూడ దాని విధేయధర్మము. వినోదకరముగ విజ్ఞానమును సముపార్జించుటకొఱకే మనము సాధారణముగ నుదాత్తవ్యాసములను జదువుదుము. ఆ విజ్ఞానము, బుద్ధిసంబంధి గావచ్చును; లేదా హృదయసంబంధి గావచ్చును." అని రాబర్టులిండ్ పండితుని యుద్దేశము.

తమ వాదమును నిర్దుష్టమగు నొకయనుక్రమమున నిర్మించుచు నప్రతిరోధవిధానమున పర్యవసింపజేయుచు కొందఱువ్యాసకర్తలు తర్కశాస్త్రానుసారముగ రచనసాగింతురు. ఇతరులు చపలచిత్తానుసారులై యథేష్ట మగుప్రసంగపద్ధతి నవలంబింతు రని ప్రీఛర్డ్ మహాశయుని యభిప్రాయము.

---

3. Lamb;

ఆధునికసాధకుల ననుసరించి వ్యాసకథనవైఖరి నవలంబింప వచ్చును; ఏదేని దృశ్యమును వర్ణింపను వచ్చును; సిద్ధాంతమును బ్రతిపాదింపను వచ్చును; కాని ధర్మోపదేశము చేయరాదు; పాఠకులకు హెచ్చరిక చేయరాదు. అది యాలంకారికరచనముగ నుండుటయు సమంజసము కాదు; బోధన కుపక్రమించుట కూడదు; మతబోధకు ముందే పూనరాదు. ఉపన్యాసధోరణీ గంధము గాని పాఠశాలాబోధనా గంధము గాని మతబోధనాగంధము గాని దాని కుండరాదు. వ్యాసకర్త తా నొక యుచ్చస్థితి నాక్రమించి పలుకుచున్నా ననుకొనుట పొరపాటు. ఆతఁ డొక మతగురుపీఠమునుండి గాని యాచార్యపీఠమునుండి గాని బోధచేయుచున్నా ననుకొనఁగూడదు. తాత్కాలికముగ నాతఁడు కాంతాసమ్మితపద్ధతిలో పాఠకులను తన కాంతరంగికులుగా భావించి తా నెఱిఁగినవారికిఁ (తన పాత్రలకు బరిచయము చేయును. ఏదేని యొక స్వీయానుభూతిని పాఠకుల కందించుటయే వ్యాసకర్తృధర్మము. ఏదేని విజ్ఞానలేశమును గఱపుటయే యాతనికి విధి; జీవితమును గూర్చి నూతనవ్యాఖ్యానమును బ్రసరింపఁజేయుటయు నాతని విధాయకము. అట్లు చేయుటలో నతని వ్యక్తిత్వము కొంత బయల్పడును. అన్నిటికంటె నాహ్లాదము గొల్పి చదువరుల నుల్లాసపరచుట వ్యాసకర్తకుఁ బ్రధానాశయము. అనఁగా కేవలము పాఠకుల యూహలకు చక్కిలిగింతలు గొల్పుట యని యర్థము కాదు. వ్యాసరచన ముబుసుపోనివారికొఱకై జరుపునట్టి కేవల సత్కాలక్షేపకార్యక్రమమును గాదు.

వ్యాస మొకమధురగీతము వంటిది; నాతివిస్తరక్షేత్రము గలది; అందు వస్తువైవిధ్య ముండవచ్చును; దాని రచనావిధానము నిర్నిబంధము గావచ్చును; ఆచారము సంప్రదాయము ననువానినిగూడ నది త్రోసిరాజనవచ్చును. కాని (౧) యొకనిర్మాణవిధాన మనియు (౨) సంగాంగిసాంగత్య మనియు (౩) సందర్భశుద్ధి యనియు వ్యాస

మున నుండవలయును. (౮) దాని కొక ప్రత్యేక భాషావేష మనియు (౯) నితరసాహిత్యప్రక్రియలవలెనే యొక విశిష్టరూప మనియు నుండుట యావశ్యకము. (౬) అది రచయితృకర్తృహంకారమును సూచించుచు (౭) విసుగు గొల్పని రచనగా నుండనగు నని జెప్సన్[1] సంపాదకుని యభిప్రాయము.

తన యాదిపదముతో జదువరిని సమ్మోహితు నొనర్చి యంత్య పదముతో సేద తీర్చుదానిపేరే వ్యాసము. ఈ మధ్యలో నతఁడుల్లా సమును గాని యాశ్చర్యమును గాని యాసక్తినిగాని యాగ్రహమును గాని కొలువు విభిన్నానుభూతులకు నెలవు గావచ్చును; చోద్య మైన కల్పనాజగత్తున కెగసి విహరింపవచ్చును; విజ్ఞానగంభీరసముద్రనిర్మజ్జన దీక్షఁ గైకొనవచ్చును; కాని మేల్కొనమాత్రము మేల్కొనరాదు. ఇది శ్రీమతి వర్జీనియాఉల్ఫ్[2] ఉద్దేశము.

బేకన్[3] పండితుని వ్యాసములయందు కొన్నిపుటలలో వ్యగ్ర మైన విజ్ఞానము ఘనీభవించి యుండును; భావముల వివరణ మీషత్తు కూడ నుండదు.

మాంటేగ్[4] మహనీయుని వ్యాసములు భావసాంకర్యముతో నుదాహరణములతో గాథలతో నొప్పుచుండును.

ఎడిసన్[5] మహాశయుని వ్యాసములలో భావ మల్పిష్ఠమై పటుత్వరహితమై యుండును; కొన్నియెడల లఘువుగ ధర్మోపదేశ మును మఱికొన్నియెడల నాత్మఘోషయు నుండుట పరిపాటి.

II నిర్మాణాదికము :—

1. సౌలభ్యము, సౌందర్యము, సుఖప్రసూతి :—

వ్యాసము సులభసుందరమై సుఖప్రసూతి కలిగి యాకర్షణీయ ముగ నుండుట యుక్తము. వ్యాసకర్తృవ్యక్తిత్వము రచనలో నంతః

1. **Jepson; 2. Virginia woolf; 3. Bacon; 4. Montaigne; 5. Addison.**

ప్రవాహముగ వెల్లిగొనును. వ్యక్తిత్వముద్రారహిత మైనచో నా వ్యాస మొకసాహిత్యకలాఖండముగ ననర్హ మనిపించుకొనఁజాలదు. మనోహర మై యుల్లాసము గొల్పుచు వ్యక్తిత్వచిహ్నిత మైన ప్రాయికముగ రచయితృ ప్రత్యేకభావస్థితి సూచక మైన) ప్రశస్తవ్యాసము, ప్రయత్నపూర్వక మైన యొక సాహిత్యసృష్టి.

2. అంగాంగి సాంగత్యాదికములు :—

అన్ని సాహిత్యప్రక్రియల నిర్మాణసామర్థ్యమువలెనే వ్యాస నిర్మాణ సామర్థ్యముకూడ నంగాంగిసాంగత్యమును సందర్భసమన్వయమును సమతను సుషమను పూర్వాపరసమన్వితిని నిర్వహించినప్పుడే వ్యక్తము కాఁగలదు.

శ్రేష్ఠ మగువ్యాసము వస్తుసంవరణమునందును వస్తువిశ్వాసమునందును కొంతసామర్థ్యమును బ్రికటించి తీరును. అట్లే భావప్రకటనయందును పదజాలపదబంధముల వినియోగమునఁ జూపు ప్రామాణికతయందును నుద్దిష్టతాత్పర్య స్ఫూర్తియందును కూడ రచయితృ సమర్థత సువ్యక్తము కావలయును. కటువుగాక సుపరిచితమును నాడంబరము లేక సరళసుందరమును నగు నాంగ్లభాషాశైలి నలవరచుకొన వలయు నన్నచో "ఎడిసన్" మహాశయుని వ్యాససంపుటముల నెట్లో మన మాంధ్రభాషాశైలి నలవరచుకొనవలయు నన్నచో కీ. శే. కందుకూరి, చిలకమర్తి ప్రభృతుల సంపుటముల నట్లహోరాత్రములు మననము చేయక తప్పదు.

ఒక సుసంఘటితపరిచ్ఛేదమును కొన్ని వాక్యములుగ విభాగించినట్లే యొక సుసంఘటిత వ్యాసమునుగూడ కొన్ని పరిచ్ఛేదములుగ విభాగింతుము. ఒక పరిపూర్ణ కలాఖండ మనిపించుకొనుటకై వ్యాసమునందు భావైక్య మెట్లావశ్యకమో యంగాంగిసాంగత్యము కూడ నట్లే యావశ్యకము. ఏకైకవిషయవ్యగ్రి మైనచో వ్యాసమున

కీ వైశ్య మనుగుణ మలవడును. అధికారికవృత్తముతో పొంది పొసఁగి యుండనియంశముల నెల్ల వ్యాసములో బరిహరింపవలెను.

3. సందర్భశుద్ధి :—

ఇందు వ్యక్తము లగుభావము లన్నియు తర్కయుక్తములై సందర్భశుద్ధిచే సుసంఘటితములై యుండుట యావశ్యకము. అనఁగా వ్యాసకర్త తనభావముల నొక క్రమపద్ధతిలో నేర్పాటుచేసికొనుట యందు శ్రద్ధ వహింపవలెను. లేనిచో వ్యాసము క్రమతారహిత మై సందర్భశూన్యమై తోఁచుట సిద్ధము. భావము లొకదానినుండి యొకటి వెలువడి మాలాపరంపరితములుగా నుండవలెను. పరిచ్ఛేదములుకూడ తర్కశాస్త్రానుసార మైనయనుక్రమణికఁ గలవై యుండుట ముఖ్యము. ఇంతకు, వ్యాసకర్త విస్పష్ట మైనయాలోచనాశక్తియు భావముల క్రమసిద్ధమైన రచనాశక్తియు తన వ్యాసములో బ్రకటింపవలె నన్న మాట.

4. ఆనుగుణ్యము- సమత (తూఁగు)

అవయవసౌష్ఠవము నపేక్షించువ్యాసములో భిన్నభిన్నభాగ ముల పరస్పరసంబంధ మాయాభాగములు వివరించు విషయముల ప్రాధాన్యనిష్పత్తిలో నుండుట యుక్తము. ఒకానొకభావమును విస్త రించుటకు వినియోగింపఁబడు స్థల మితరభావములకంటె నీ భావము నకుఁ గల ప్రాధాన్యనిష్పత్తినిబట్టి యుండును. అనఁగా నాయా యవ యవముల విస్తరణము వానివాని ప్రాధాన్యమునుబట్టి జరుగు నని భావము. ప్రాధాన్యమున కనుగుణము గాని యవయవ విస్తృతివలన వ్యాసములో సమతాగుణము లోపింపఁగలదు, అట్టి తూఁగు లేనివ్యా సము వ్యాసమే యనిపించుకొనదు. అందుచే వ్యాసకర్త ప్రాధాన్యాను గుణ్యముగల భావవిస్తరణమునెడ దృష్టి నిలుపవలయును. అల్పవిష యమున కధికప్రాధాన్యము నిచ్చుటగాని ముఖ్యవిషయమున కల్పీకర

ణముగాని జరుగరాదు. భిన్నభిన్నాంశములకు వ్యాసములలో నర్హమైన ప్రాముఖ్యము నొసఁగుట సమంజసము.

5. ప్రారంభోపసంహారములు :—

చక్కని యారంభ మాసక్తిప్రేరకమై చదువరుల నాకర్షించుటయే కాదు; వ్యాసమునకు శాసనసామగ్ర్యము నొసఁగుచున్నది.అది కావ్యార్థసూచనము చేయుటయే కాదు;వ్యాసము సాధించు'కార్యము' నుగూడ స్ఫురింపఁజేయును.

మంచి యుపసంహారము వ్యాసములో వ్యాసకర్త చేయుసమస్త కృషికిని పరాకాష్ఠ. అది యొకయంశమును స్థాపనచేయును. అందుచే నొకముద్రపై నది తిరిగి ముద్రవేయు నన్నమాట.

ప్రారంభము ప్రధానాంశమునకు దారితీయుచుండగా నుపసంహారము తత్ప్రధానాంశమునకు గ్రిమపరిణామ మగుచుండును.

6. ప్రారంభములు :

కొన్నికొన్నివ్యాసములకీ క్రిందియారంభవిధానము లుండును:—

(అ) ఏదేనికథ లేక ఘటన. ("ముఖస్తుతిని గూర్చి"[1])

(ఆ) ఒక యుదాహరణము. ("మేల్కొని పరుండుట"[2])

*(ఇ) ఒక సమస్య. ("సర్ పోజర్......"[3])

(ఈ) సూటిగ నారంభము. ("నిద్రనుగూర్చి"[4])

*(ఉ) అసంగతము గానియసంగతము. ("గారడివాండ్రు, లేక మాంత్రికులు"[5])

(ఊ) ఆకస్మికారంభము. ("రైలందుకొనుటనుగూర్చి"[6]); ("చెవులనుగూర్చి"[7])

---

1. Steel "On Flatery"; 2. Dickens., "On Lying Awake"; 3. Addison, "Sir Roger at the Assizes", 4. Hurt, "On Sleep"; 5. Lucas, "The Congurers"; 6. Gardener, On catching the Train"; 7. Lamb, "On Ears";

7. ఉపసంహారములు :—

కొన్నికొన్ని వ్యాసముల కీక్రిందియుపసంహారవిధానము లుండును :

(అ) ఒక సూచన. ("షేక్స్పియరునుగూర్చి"[8])

(ఆ) ఒక మలితలంపుతో, లేక వ్రాంత ముగించినపిమ్మటవ్రాతతో ("నిద్ర"[9])

(ఇ) ఒక యుదాహరణము. ("భావనాహ్లాదములు"[10])

(ఈ) ఒక హెచ్చరిక. ("నగరములోరాత్రిలపరిశాంతత"[11])

(ఉ) అంతర్లాపివిశేషము. ("గారడివాండ్రు, లేక మాంత్రికులు"[12])

(ఊ) ప్రథమపరిచ్ఛేదభావ పునశ్చరణము ["భూగోళశాస్త్ర పరిశోధనము"[13])

(ఋ) దృష్టాంతీకరించుకథతో లేక,ఘటనతో	"ముఖస్తుతినిగూర్చి"[1]
(ౠ) హఠాదుపసంహృతి	"రైలందుటనుగూర్చి"[2]; లేక "నాతొలియాకాశయానము"[3]

ఆకస్మికముగ భావము మాఱుటతో నిట్టియాకస్మికోపసంహార మేర్పడుట సర్వసాధారణము.

8. రచనాఫణితి :—

వ్యాసవిభూతి, రచనాఫణితినిబట్టి యుండును. సంభాషణమున కుండునట్టి ధారాశుద్ధిని స్ఫురింపఁజేయుట వ్యాసమందలి భాషాసాలభ్యమున కుండవలసినధర్మము.ఏదోష మున్నను వ్యాసమున వితండవాద మనుదోషము మాత్రి ముండరాదు; పాండిత్యగర్వప్రకర్ష కందులో స్థానము లేదు.

---

8. Johnson, "On Shakespeare"; 9. Hunt, "Sleep"; 10. Addison, "The Pleasures of Imagination"; 11. Gold Smith, "A City Night Peace"; 12. Lucas, "The Congurers"; 13. Milne, "Geographical Research."

1. Steel, On Flattery;" 2. Gardener, "On Fatching the Train"; 3. Wells, "My first Elight".

సాధారణముగ వ్యాసకర్తృ-వ్యక్తిత్వమున కందలిశైలి సూచిక వంటిది. వ్యాస మాత్మాభివ్యక్తి(ప్రతిబింబము)గల సాహిత్యశాఖకుఁ జెందినరచన. అది వ్యక్తిగతము, నాత్మాశ్రయము ననందగును.

విధములు :—

వ్యాసములను స్థూలముగ రెండువిధము లని(తెగలని) విభజింపవచ్చును. వానికి (౧)భావనాపరవ్యాసము లనియు. (౨)"ననుభూతిపరవ్యాసము లనియు పేళ్ళు.

1. భావనాపరవ్యాసము :—

సాధారణముగ నిది విజ్ఞానాత్మకరచనమై నిష్కృష్ట మగురూపరేఖలతో నుండును. వ్యాఖ్యానపూర్వకములును తాత్త్వికములును వాదోపవాదయుతములును విమర్శనాత్మకములును నైతిహాసికములును జీవితచరిత్రసంబంధులును ననఁదగు నట్టివి భావనాపరము లైన వ్యాసముల తెగలోనివి.

2. అనుభూతిపరవ్యాసము :

భావనాపర మైనవ్యాసమువలె నంతగా నాలోచనాశక్తిని పెంపొందింపక యనుభూతిపర మైనవ్యాసము రసభావములను ప్రేరేఁచును. విజ్ఞానప్రధానము దీనిప్రధానోద్దేశము గాదు. వినోదము గూర్చుటయే దీని ప్రధానోద్దేశము. పైదాని యంతటిరూపరేఖలు దీని కుండవు. దీనిలో భాషయు నెక్కువధారావాహికగా నుండును.

వర్ణనాత్మకములును కథనపరములును చాపల్యాయుతములును హాస్యజనకములును ననఁ దగునట్టివి యనుభూతిపరము లగువ్యాసముల వర్గమునకుఁ జెందఁగలవు.

3. వీనివీని విభేదములు .—

మొదటికోటికిఁ జెందినవ్యాసములు నిర్దిష్ట మగునుద్దేశమును గలిగి ప్రయోజనకప్రమబద్ధములై యుండును. రెండవజాతివి యూహా

హోహములపై నాధారపడి రచయితృభావశబలతనుబట్టియు చిత్తచాపల్యమును బట్టియు కొనసాగఁగలవు.వీనివీని శైలులుగూడవిభిన్నములు.

కాని యొక్కొక్కప్పు డొకానొకపద్ధతికిఁ జెందినవ్యాస మింకొకపద్ధతికిఁ జెందినవ్యాసలక్షణముల నవలంబింపవచ్చును.అనఁగా పరధర్మావలంబనము గలవ్యాసము లుండుటయుఁ గలదు.

కథనాత్మక మగువ్యాసమును హాస్యజనకమగుధోరణిలో గాని, చాపల్యయుత మగుధోరణిలో గాని రచింపవచ్చును.[1] ఐతిహాసిక వ్యాసము, కథనఫణితిలో నడిచిన నడువ వచ్చును[2] అట్లే వర్ణనాత్మక వ్యాసము తాత్త్వికపర మగుటయుఁ గలదు.[3]

వ్యాసకర్తకు వ్యక్తిత్వ మొక్కటే కాని భావశబలత లనంతములు.ఆ భావశబలతనుబట్టి వస్తువిన్యాసమున వైవిధ్య మేర్పడుట సహజము. ఒకనిర్దిష్టప్రయోజనము గలవిధాన మనియు,హాస్యజనక, చాపల్యసంయుత,వాదయుక్త, కారుణిక, మార్దవానుగతిక భావనాత్మకాదు లనియు నాయావిధానములను వర్గీకరింపవచ్చును.

చక్కనివ్యాసము, రచయిత మనస్సునకు ముకురము (అద్దము) వంటిది.అతనిభావములు నుద్దేశములు ననుభూతులు నాశయములు మున్నగునవియాతనివ్యక్తిత్వమునువ్యాసములోముద్రింపఁగలవు కొందఱు త్తమపురుషములో రచనము సాగించి చదువరులకు సన్నిహితులగుదురు.'ల్యాంబ్,'[1]'గార్డినర్',[2]'లూకాస్'[3]వంటివారి నిందుల కుదాహరింపవచ్చును.ఈపద్ధతిలో మనము వ్యాసకర్తకు సన్నిహితమిత్రముల మనెడిభావము నొందుదుము. ఇట్టిపరిచయ ముల్లాసకరముగ నుండును.

---

1. Dickens, "Lying Awake"; 2. Macauley, "The Revolution": 3. Gold Smith, A City Night Peace".

1. Lamb, 'on ears', 2. Gardener, 'on catching the Train' 3. Lucas, 'the condurers'.

వ్యాసకర్త వ్యాసములో నంతర్వాహినిగ తనవ్యక్తిత్వము నెంతగా ప్రవహింపఁజేసిన నంత మంచిది. గ్రొంగ్రొత్తలైన యాలోచనామార్గములనుగూడ నాతఁడలవరచుకొనుట యావశ్యకము. పదునేడవశతాబ్దిలో నాంగ్లసాహిత్యమునందు 'ఓవర్ బరీ'[4], 'కౌలే'[5] 'టెంపిల్'[6] 'డ్రైడన్'[7] ప్రభృతులు కొంతవఱకిట్టిమహనీయులే!

ఇంతకు నీసాహిత్యమం దైనను వ్యాసము కొంతకొంతగా సంక్షిప్తము రేఖామాత్రము నసమగ్రము నసంపూర్ణము నిష్కృష్టక్రమవిధానవిరహితము నగురచన మని చెప్పి సంగ్రహముగ నిప్పటికి విరమించుట చాలును.

---

4. Overbury; 5. Cowlay 6. Temple; 7. Drydon.

విజ్ఞప్తి

ఈ దిగువ నొసంగబడిన నాల్గునాల్గు పదములను పద్యరూపమున రామాయణభారతభాగవతాంతర్గతగాథ లాధారముగ గైకొని దత్తపదులు మాయాంధ్రకవులెల్లరును లిఖించి యాశ్వయుజకార్తిక సంచికలో బ్రచురింప సకాలమున బంపఁ బ్రార్థితులు.

(1) రణము-గుణము-చణము-గణము

(2) నన-సన-నన-పన.

విజ్ఞాపకుఁడు
పత్త్రికాసంపాదకుఁడు

గ్రంథస్వీకారము-సమీక్ష

(శ్రీబండారు తమ్మయ్యగారు)

1. మహాజన చరిత్రి (ప్రథమ భాగము) కర్త విమర్శకాగ్రేసర కొత్త భావయ్యచౌదరిగారు క్రౌను. పుటలు 24 వెల 0—50.

2. పద్మలేఖావళి (రెండవ భాగము) కర్త శ్రీ కోగంటి దుర్గా మల్లికార్జునరావుగారు. క్రౌను. పుటలు 24 వెల 0—50.

ప్రకాశకులు—శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావుగారు
కార్యదర్శి భారతీ సమితి, పామఱ్ఱు. కృష్ణాజిల్లా.

1. ఇందు మొదట ఆంధ్రప్రభ పత్రికలో ప్రచురితములై యిప్పుడు గ్రంథరూపముదాల్చిన

1. బొల్లిని మునిస్వామినాయుఁడు
2. రఘుపతి వెంకటరత్నమునాయుఁడు
3. పానుగంటి రామారాయణింగారు
4. గాజుల లక్ష్మీనరుసులు శెట్టి

యను నలువురు దేశభక్తుల జీవిత సంగ్రహములుకలవు. మునిస్వామినాయుఁడు, రామారాయణింగారలు బ్రిటిషుప్రభుత్వపు హయాములో జస్టిసుపార్టీ నాయకులుగానుండి ప్రభుత్వమువారి మంత్రులుగా సమర్థతతో దేశసేవ గావించినవారు. వెంకటరత్నమునాయుఁడుగారు బ్రాహ్మమతావలంబులై, బందరు. కాకినాడ కళాశాలలందధ్యాపకులుగను, మదరాసు విశ్వవిద్యాలయోపాధ్యక్షులుగను చిరకాలము విద్యాశాఖలో సేవయొనర్చిన మహనీయులు. దేవులపల్లి కృష్ణశాస్త్రి మున్నగు పలువురకు గురుదేవులు. లక్ష్మీనరుసులుసెట్టిగారు ఈస్టు-ఇండియా కంపెనీ పరిపాలనకాలమున మదరాసు రాష్ట్రముననుండి దేశీయులకు పలువిధముల సేవగావించినవారు. పరవస్తు చిన్నయసూరిగారికి ఆశ్రియులై, వారి యభ్యున్నతికి గారణమై, యాంధ్రభాషాభిమానులకెల్ల నభివంద్యులైనవారు. కాలతారాన్వ పద్యమున వీరి

చరిత్ర మొదట నే యుండదగినది. ఈ గ్రంథమునందందు భాషాదోష ములు హెచ్చుగ నేయున్నవి. పత్రికలలో బ్రకటితములైనప్పు డెట్లు న్నను, గ్రంథరూపమున వెలువడినప్పుడవి సంస్కరణమందవలసినది.

2. మల్లికార్జునరావుగారు తమ బంధుమిత్రులుకొందఱితో. పద్యరూపముననే యుత్తర వ్యవహారములొనర్చు పరిపాటికలవారు. ఇట్టి లేఖలుకొన్ని యింతకుమున్న ప్రథమభాగమున ప్రకటించెను ఇది రెండవది. ఈపద్ధతి కేవల మపూర్వముకాదు. బొబ్బిలి సంస్థాన కవీశ్వరులు కీ. శే. మండపాక పార్వతీశ్వర శాస్త్రి మున్నగువారు తమ కాలములో పత్రికలలో ఉత్తరవ్యవహారములు, వివాదములు పద్య మాలికా రూపముననే కావించెడివారని వినికి.

ooooooooooooo

సీ॥ స్వాహాస్వధావధూమోహనాకారుభూ
  మ్యమరసేవ్యుని జగత్ప్రాణసఖుని
సప్తజిహ్వుని మహారాజస్సమన్వితు మేష
  వాహను సర్వగీర్వాణవదన
సంకాశమూర్తి వైశ్వానరు బాదత్రి
  యోపశోభితు పీతిహోత్రు సుచిని
జాతవేదుని ధనంజయు గౌరవర్ణుని
  శక్త్యాదిసాధన సప్తహస్తు

గీ॥ నగ్ని గేవుని విధ్యుక్త మగువిధమున
నిలిపి సమిదాజ్యచరుతృప్తి సలిపి రవుడు
క్షత్రియోక్తసదాచారసరణి మెఱసి
సర్వజనసమ్మతంబుగ సతియు బతియు. 67

క॥ నిగనిగ కనుగవ కాటుక
దిగజారగ గంధఫలకదీప్తులు మెఱయన్
మగువకు నగుమొగ మలరెన్
భుగభుగమను హోమధూమపుంజం బొదవెన్. 68

మ॥ చతురంలోన్నతవేదిపై మణిగణాంచత్స్వర్ణపీఠంబునం
దతిమోదంబున బొంగి దంపతులు దారాసీనులై బ్రాహ్మణ
పతితుల్ దీవన లియ్య గొంతలు హరిద్రాముద్రరంజిల్లున
క్షతముల్ సల్లగ నుల్లసిల్లిరి సదాచారంబుతో నంతటన్. 69

మ॥ ధరణీనాధ కులావతంసము జనస్తవ్యుండు శృంగారశే
ఖరు డత్యంతము భక్ష్యభోజ్యముల దత్కాలంబునం బంధుభూ
వరులం దృప్తుల జేసె నాల్గుదినముల్ స్వప్రాభవం బేర్పడన్
వరు డంతన్ గృతశేషహోమవిధియై వామానమాయుక్తుడై. 70

ఉ॥ బాలికలజ్జరాగముఖభవ్యమణుల్ సమకూర్చి వేడుకన్
బోలు రచింప చిత్రిసుమపుంజము లొప్పసరోవరంబు శుం
డాలము వేవశావశత డాయువిధంబునఁబొచ్చె నంగనా
జాలము నాగ వెల్లినరుసన్ సమకూర్పగ సంతసంబునన్. 71

వ॥ ఆ సమయమున. 72

సీ॥ గజపతిమదిని సఖ్యం బెంచి పంపె మో
దంబుతో భద్రిదంతావళములు
మలయాద్రి నేలుభూతలనాథు డర్పించె
ఘనతరశ్రీఖండ ఖండవితతి
దామ్రిపర్ణీతీర ధరణీశ్వరుడు దెచ్చె
హురుమంజిముత్యాలసరులు గొన్ని
ద్వీపాంతరపురాజు దెచ్చిచ్చె ననుపమ
చీనిచీనాంబరశ్రేణు లెల్ల

గీ. మఱియు దగురాజు లెల్ల సమ్మదముతోడ
మణితురంగమసుందరీ మణిసువర్ణ
భూషణంబులు తగుకట్నములుగ నొసగి
రతిముదంబున బొంగి ధరాధిపతికి. 73

వ॥ ఇవ్విధంబున నవ్వివాహమహోత్సవంబు సమగ్రింబగుటయు ననం
తరంబ. 74

క॥ కందర్పకేతు డమ్మక
రందునితో వేగ నిజపురంబు ప్రివేసిం
పందగు ననుటయు సేనల
నందఱ నడపించె నట్ల యాసమయమునన్. 75

క॥ జననీజనకులు గారా
మున బెంచినగోల గాన ముందుగ నత్తిల్
గసబడుటకు దలగెడున
వ్వనితామణి గని యనంగపతి యి ట్లనియెన్. 76

క॥ బాలా యత్తిలు జూచెద
వేలా యీలాగు దలక హృదయేశుడు నిన్
లాలించును వగ పేటికి
చాలించుము చింత వికచసారసనయనా. 77

ఉ॥ అత్తకు నాడబిడ్డ కెదురాడకు మమ్మ నిజేశు డల్గినం
దత్తర మందకమ్మ పతి దైవము నిక్కువ మమ్మ యెవ్వడుం
బత్తి యొనర్చునాథుడని పల్కరు నిక్కకు జుమ్మ యమ్మ నీ
వత్తిలు చొచ్చి బాంధవుల నందఱ బ్రోపగదమ్మ యిమ్ముగన్.

చ॥ చెలువుని చిత్తవృత్తి గని సేవయొనర్పుము తల్లి యత్తమా
మల భయభక్తులం దనుపు మాన్యమహీసుర బాంధవాశ్రితా
వళులకు నిష్టవస్తువు లవారితలీల నొసంగు మెవ్వడుం
బొలతి యశంబు దేగలవు పుట్టినయింటికి జొచ్చినింటికిన్. 79

ఉ॥ పంకరుహాక్షి నిన్ బిలువబంపెద బక్షములోన నెమ్మదిన్
జంకగ నేల సర్వజనసమ్మతరీతిని యత్తవారిలో
బొంకముగా మెలంగు నినుబోటులు సంతసమంది చూడ నే
ణాంకకరావతంసు నుమయట్ల భజింపుము ప్రాణవల్లభున్. 80

గీ॥ తల్లి! చింత యేల తలయెత్తి ననుజూడ
వమ్మ నమ్మ గన్నయమ్మ యనుచు
వరుసతో ననంగవతి యిట్లు బహుభంగి
పట్టి నూరడించి పలికె నంత. 81

సీ. శృంగారశేఖరక్షితినాథు డవ్వేళ
వరుసతోడ ననంగపతికి దనకు
దగినసమస్తబాంధవులకు మ్రొక్కవా
సవదత్త బరికించి సరభసమున

నూరడించి యనేకధారుణీసురమంత్రి
భటహితయాచక ప్రతతితోడ
గంధర్వకేతు భూకాంతుండు పాటలీ
పుత్రింబునకు జన బూను టెఱిఁగి
గీ॥ యల్లునిని మాటికిని గౌనియాడి యాడి
యుస్సురనుచు దనూభవ నొప్పగించె
నాడుబ్రతుకు పరాధీన మనుచు నచటి
యంగనలు మాటిమాటికి నాడుకొనగ, 82

సీ॥ నవరత్నమయభూషణములు బంగరుకోళ్ల
పట్టెమంచములు హొంబట్టుపరువు
లనుపమవర్ణ చీనాంశుకంబులు జాల
వల్లికల్ తబుకులు వ్యజనములును
పటవాసముఖబహు పరిమళ ద్రవ్యముల్
శారికాకీర పంజరచయములు
నిలువుటద్దంబులు వెలలేనిబరిణెలు
జాళువాపావలు చందువాలు
గీ. మొదలయిన పసదనములు సమ్మదముతోడ
నాత్మజకు నిచ్చె నత్తింటి కనుచునపుడు
శ్రీలు మెఱయంగ శృంగారశేఖరుండు
నపుడు బాంధవులెల్ల నౌనని నుతింప. 83

మ॥ ధరణీనాయకరత్న మయ్యెడ సమస్తబ్రాహ్మణాశీర్వచ
స్ఫురితప్రాభవుడై శరత్సమయసంపూర్ణేందుబింబాననల్
వరుసన్ నాట్యము సల్ప దూర్యరవముల్ వ్యాకీర్ణతన్ భూమియుం
బరమున్ నిండగ నాత్మపట్టణము శుంభల్లీల జొచ్చెన్ సిరిన్. 84
వ॥ అయ్యవసరంబున. 85

సీ॥ చంద్రశాలాంతర స్తంభజృంభితమర
కతమణితోరణావృతనభంబు
నాగుల్యకీర్ణనానావూనసూనప్రి
తానమానిత నిషద్యానుతంబు
తాయమానాయతముక్తావితానాంకితా
ట్టవ స్తుప్రజంబు
నగరుధూపోద్ధధూమాళికజలధరో
దయనటద్భనన చంద్రికిరణంబు

గీ॥ రాజబింబాననాకర రాజమాన
రత్నకల్పిత మంగళారాత్రికంబు
నగుచు దనరారె దత్పురాభ్యంతరంబు
రాజురాకకు ముదమున దేజరిల్లి. 86

క॥ ధరణీశ్వరుండు సుదతీ
కరగ్రహమహోత్సవంబు గైకొని కడకన్
గురుబుధబాంధవలలనా
పరివృతుడై వచ్చె ననుచు బట్టణవీధిన్. 87

సీ॥ తురుమున జంగల్వ విరిదండదిగజారు
టెఱుగక జనుదెంచె నింతి యొకతె
దపములు యావకాస్పదములుగా జేయు
మగువ గాదని వచ్చె మడతి యొకతె
విడవిడబారు నీవీబంధ మొకకేల
గీలించి చనుదెంచె బేల యొకతె
కుడికంట కజ్జలం బిడుకొని డాకంటి
దాల్పక వడి జేరె తన్వి యొకతె

గీ॥ సౌధవాతాయన పరిదేశముల కట్లు
చంద్రముఖులెల్ల కడురభసమున జేర
వచ్చి యవ్వేళ నానందవార్ధి దేరి
తెల్లికొమరుని జూచిరి ప్రేమ మెసగ. 88

వ॥ అప్పుడు. 89

ఉ॥ మంగళగీతముల్ జెలగ మానిను లారతు లీయ వేడుకన్
బంగరుపల్లకీ డిగి నృపాలుడు తూర్యనినాద మొప్పగా
సంగనతోడ నాత్మభవనాంగణవాటిక జొచ్చె పౌరు లు
ప్పొంగుచు గొల్చి రా ధరణిపు ల్గడు సంతస మంది చూడగన్. 90

వ॥ ఇవ్విధంబున నవ్వసుంధరాతలేశ్వరుండు సతియుం దాను గృహ
పరివేశంబు చేసి కృతకృత్యుండై వివిధబాంధవ సందోహయాచక
వ్రాతంబుల యథార్హ వస్తుప్రదానంబునం దనిపి సకలదేశాగతరాజ
వర్గంబున కాజ్ఞ యొసంగి యంతఃపురంబునకుం జని యొక్కనాడు.

సీ॥ కలకలనగు మేలుకట్టురం గెఱిగించు
నీలపురాకట్ట నేలతోడ
గలవరంబుల శారికలపల్కు లాలించు
రాజిల్కగమి పంజరములతోడ
ధళధళ మెఱయు నిర్ధపుటద్దముల గాన
నగు వాలితబొమ్మల సొగసుతోడ
దలిరాకుగముల గొందమ్మిరేకులు గూర్చి
పన్నిన క్రొన్ననపాన్పుతోడ
స్మరపటవాస ఘుమఘుమం ఘుమలతోడ
కమలమాణిక్యకృత కవాటములతోడ
సమలయానిల హాతాయనములతోడ
సమలయాన్విత కేకి నాట్యములతోడ. 92

సీ॥ ననవిలుకానిమన్నన గన్న వనెడు పూ
గములతో నవ్యపూగములతోడ
దళములా తాంబూలదళముల దగుకరం
కములతో మృగమదాంకములతోడ
గదలిక ల్లేని యక్కఁదలిక ల్మెఱయుద్వా
రములతో సలిలపూరములతోడ
నెలరాల సలరుదిన్నెల బొల్చు గంధసా
రములతో నళివిహారములతోడ

చకచకల హెచ్చు సాలభంజికలతోడ
ప్రమదము లొసంగు నగరుధూపములతోడ
ప్రభల వెలిగెడు కేతన వ్రతతితోడ
గొమరుమిగిలిన కేళీగృహమున కరిగి. 93

చ॥ పగడపుగోళ్లు చందనపుబట్టెల జెన్నయి పద్మరాగపుం
బొగడల నంటి కెంపుజిగి బొల్పగువ్రాతల మేలుకట్టుతో
సొగసగుపందిరిం గలిగి శోభిలి మానసభూనిధానమై
భుగభుగ తావు లీకొనినపూవుల పానుపుమీఁద నున్నడన్ 94

సీ॥ గోవజవ్వాదినిగ్గులు బయల్పడకుండ
గలయ గొజ్జగినీట జలకమాడి
తరుణారుణాంశు సుందరతరద్యుతుల జె
న్నలరారు కెంజాయవలువ గట్టి
యగరుధూపంబులచే నార్చి చిక్కు సడల్చి
కురులు చక్కఁగదువ్వి తురుము దురిమి
నొసల కస్తురినామ మెసగ బాలిండ్లపై
ఘనసారకాశ్మీరగంధ మలది

నవ్యకాంచనమణిభూషణములు మేన
దాల్చి చెలువొందు వాసవదత్తకడకు
నృపవరప్రేర్యమాణయై నెలత యొకతె
వచ్చి యిట్లని బలికె భావంబు దెలియ. 95

మ॥ పలుకుంగుబ్బల కబ్బ వింతలగురంగు ల్నీదు కెమ్మోవికిం
గలుగున్ వేరొకడాలు చెక్కులపయిం గన్పట్టు మేలైన చి
న్నాలు నెమ్మేనికి నెల్ల జేరు దగువన్నెల్ నిక్క మెన్నంగ నో
కలికీ నీకు నభీష్టసిద్ధి యగు వేగన్నమ్ముమీ నెమ్మదిన్. 96

క॥ శంక యిక నేల పదమో
పంకేరుహనయన ధరణిపాలకవరవా
మాంకస్థాయిని వగుదువు
సంకేతస్థానయానసమయ మిది చెలీ॥ 97

చ॥ కమలదళాక్షి నీకు నుపకార మొనర్చువిధంబు దోపగా
గమలహితుండు గ్రుంకె బొడకట్టె శశాంకుడు తూర్పుకొండపై
రమణుడు నీదురాకకును రాగమునం గలిపెట్టి యుండు వే
గమె యటు రాదగుం దెలియ గారణమే మిక జాగుసేతకున్. 98

క॥ అని పలుకుచున్నదూతిక
గని సిగ్గున మోముద్రిప్ప కమలాయతలో
చన జూచి సకియలందఱు
నన విలుతునియాజ్ఞ దెలిపినను జెలి యంతన్. 99

సీ॥ కనకపంజరశారికల ముద్దుగుల్కుప
ల్కులు వినునెపమున గొంతసేపు
నంచబోదల నడ ల్గాంచి సంతోషించి
కొనువిధంబేర్పడ గొంతసేపు

ఉ॥ ఆసవగంధబంధురము లౌవదనాబ్జము లెత్తి నింగిపై
డాసినమేడలం దొగి మిటారులు నిల్చి నృపాలు జూడగా
భాసిలె బూలమార్గములు పంకరుహాళిరవిభ్రమంబుతో
నాసమయంబునందు బ్రియదానసపంక్తులె గానసాటచేన్. 31

చ॥ తరుణి యొకర్తు రేని దమి దప్పక జూచి తదియ్యరూపమో
వరినివిపించి దన్నచట వ్రాయగ దద్విభుండందు జేర న
గ్గురుకుచ నేర్పుతో నృపునకున్ సుమచాపముచేత వ్రాసె న
ద్దిర యది యెంతప్రౌఢసుదతీమణియో పరికించి చూడగన్. 32

సీ॥ అరదంబు లొఱసి కస్తురిబెల్లు లురివిన
నరుగులు జవ్వాది నలుకువారు
తురగము ల్దొక్క గప్పురపుదు మ్మెగసిన
సరణుల బన్నీరు జల్లువారు
ధ్వజదండహతి గందుతలిరాకుతోరణం
బుల హారిన్మణులు గీల్కొలుపువారు
రాజుమో మరసి కరంగిన శశిమణి
స్థలముల వజ్రము ల్దార్చువారు

నై జనులు పురి గై సేయు నవసరమున
ఖ్యాతవిభవుండు కందర్పకేతునృపతి
కుసుమపురపతియనుమతి నసదృశగతి
సిరుల కిరవైన విడిమట్టు జేరె నపుడు. 33

క॥ ఆసమయంబున రాజా
జ్ఞాసూచిత యగుచు వేడ్క జలజాతాస్యల్
డాసి కొలువంగ జనక్షా
వాసము సొత్తైంచుచున్న వాసవదత్తన్. 34

గీ. కని జనని యక్కునను జేర్చి జనకు డంత
ప్రేమ శుద్ధాంత కాంతల బిలిచి యపుడు
చంద్రవదనకు మంగళస్నానవిధులు
సలుపవలె నన మది బొంగి లలన నంత. 35

సీ॥ పగడంపుగుంద్రిగంబములపై నెలరాల
నలరారు దూలంబులందు గీలు
కొన్న కెంపులజిగివన్నె పట్టెలమీద
పావమే పరిపచ్చపలక లలరు
పందిరిలో నవపల్లవతోరంబు
ల కదళీస్తంభములందు కనక
పూర్ణకుంభంబులం బొల్పగు నవరత్న
మయశుభ వేదికా మధ్యమునను

గీ॥ బినరుహాసన లోక పెల్లిపీట బెట్టి
తలిరుబోణిని వాసవదత్త నునిచి
వరుసతోడుత నిల్చి దీవన లొసంగి
యక్షతము లిడి గౌరికల్యాణ మనుచు. 36

సీ॥ గురుకుచంబుల బెనగొన్నహారావళుల్
బయ్యెదవెలువడి బయలురాక
నరచందమామతో సరివచ్చునిటలంబు
పై కుంతలంబులు పరుగులెత్త
దిటముచాలక గిటకిటమను కౌదీగె
యంబరావృతి నసియాడుచుండ
శ్రమ సముద్భూత నిశ్వాసానిలము తావి
గొన భృంగములు గుంపుగూడి చేర

గీ॥ జెలిగి నెమ్మొగమున జిరుచెమట లూర
గలితకంకణ ఝణఝణత్కార మెసగ
మానవతి యొకర్తు సంపెంగనూనె యంటె
నతిముదంబున బొంగి యయ్యతివ కడుపు. 37

సీ॥ కపురంపుజవ్వాది కమ్మకస్తురి హరి
ద్రయు గూర్చి నలుగిడె రమణి యొకతె
కమ్మన వలచుచొక్కపు మంచిగంధంపు
టటకలి పెట్టె వామాక్షి యొకతె
సలిలశాలకు దెచ్చి కలువరాపలకపై
నిలిపె మక్కువతోడ లలన యొకతె
బంగారుబిందెల బన్నీరు దొరలించి
జలక మార్చె గడంకనెలత యొకతె

గీ॥ జలుగుదువ్వల్వ కెంగేల నలువరించి
కదిసి తడియొత్తె నొక్క పంకజదళాక్షి
వ్రాతచరగుల చెంగావివలువ గట్ట
నిచ్చె నొక బాలికామణి యిందుముఖికి. 38

చ॥ నళినదళాంతవృంత పవనంబులచే దడియార్చి పెన్నెరుల్
గలయగ దువ్వచుం గుసుమగర్భముగా జెలి యొకర్తు కైశికం
బలవరపం బయోజముఖ యాస్యము చూడగనొప్పె నయ్యెడన్
లలిత మిళిందబృందపరిలక్షితపుల్ల సరోజమో యనన్. 39

ఉ॥ పంకరుహాక్షికి న్నిటలభాగమునం గొనగోర దీన్నగా
గుంకుమరేఖ దిద్దె నొకకుంజరయాన సరోషచిత్తమీ
నాంకధనుర్విముక్త దళితాఖిలపాంథశరీరశోణితా
లంకృతివిభ్రమాశుగసులక్షణలక్షితలీల బొల్పుగన్. 40

క॥ ఉడురాజ బింబవదనకు
గడకం గడకన్నులందు గజ్జల మిడె న
య్యెద నొకపడంతి చెలువల
రెడుచాతుర్యమున సొగసు రెట్టింపంగన్. 41

చ॥ పొలతు లమూల్యదివ్యమణిభూషణపేటిక దెచ్చి యందులో
గలమణిభూషణావళులు గన్గొని కాంచనపద్మపత్రిమం
జుల మగుతేమనై సొబగుజూచి సఖీమణి మేనికాంతితో
దులగన వా విభూషణతతుల్ నిజమంచు వచించి రయ్యెడన్. 42

క॥ అద్దము జూపెను చెలి కొక
ముద్దియ సఖ నీదు ముద్దుమోము పసుమనం
గద్దరి శశిదెచ్చితి నీ
వద్దికి నిదె చూడు మనుచు వచియించుగతిన్. 43

సీ॥ ముంగరజేర్చుక్క ముత్తియంబుల జల్లి
బలిరెలు గమ్మలు బావిలీలు
పతకముల్ గొలుసులు బన్నసరంబులు
గ్రైవేయకంబులు నేవళములు
కడియంబులును నూడిగంబులుం గరము లం
గదములు గంటలకాంచికయును
యందియలును మట్టియలు పీరమట్టెలు
గభుకులబొబ్బిలి కాయబోళ్లు

గీ॥ ననగ జేరెన్నికైనట్టి కనకరత్న
ఖచితభూషావిశేషముల్ గ్రిమముతోడ
మించుబోణికి మైనలరించి రపుడు
చంచలాక్షులు మది బొంగి సరభసమున. 44

వ॥ అంత నక్కడ. 45

ఉ॥ అంగన యొకర్తు పీట యిడె నంబుజలోచన యొకర్తు రాజహా
రిం గడువేడ్క నం దునిచె లేమ యొకర్తు నృపాలరత్న ర
త్నాంగద ముఖ్యభూషణము లందుకొనెం గలకంఠి యొకర్తు తె
చ్చెం గనకస్థసౌరభవశీకృతతైలము బైడిగిన్నియన్. 46

చ॥ కలుకమిటారి గబ్బిచనుగొండల హారలతల్ నటింపగా
గలనినదంబుతోడ గరకంకణము ల్మ్రోయుచుండగ జూర్ణకుం
తలములు ఫాలభాగమున దాండవమాడగ సంతసంబుతో
నలికులవేణి యొకర్తు శిర సంటె నృపాలకచక్రవర్తికిన్. 47

చ॥ గిటగిట బేదకాను వడకింపుచు గస్తురి నల్గువెట్టె ను
త్కటకటకధ్వనుల్ జెలగ గామిని యొకర్తు శిరోరుహంబులం
దటకలి వెట్టె గందమున నంగన యొకర్తు గటీతటీనట
త్పట యగుచున్ రయంబున నృపాలకమౌళికి సంతసంబుగన్. 48

క॥ కైదండ యొసగె నవుడొక
సైదలి నడిపించె సలిలభవనంబునకున్
వేదండయాన యొక్కతె
యాదరమున నవ్వసుంధరాధీశ్వరునిన్. 49

చ॥ అనుపమరత్నపీఠమున నద్ధరణీవిభు నుంచి యొక్కమా
నిని మణిపూర్ణకుంభముల నించినగొజ్జగినీరు ముంచి మ
జ్జన మొనరించె నొక్కనవసారసలోచన జిల్గుదుప్పటం
బున దడియొత్తె బెన్నెరులు భూపవరాగ్రణికిన్ రయంబునన్. 50

క॥ జలజాస్య యొకతె జిలుగుం
జలువలు దెచ్చిచ్చె నొక్కసతి గద్దె యిడెన్
గలకంఠి యొకతె కస్తురి
తిలకము గొనగోర దిద్దె ధీరాగ్రణికిన్. 51

సీ॥ తనుకల్పతరు సుమ స్తబకంబు లన దెల్పు
బొలుచు ముత్తియముల పోగుజోళ్లు
గ్రహము లన్నియు ననుగ్రహము సేయగ దాసి
నట్లున్న నవరత్నహారములును
హస్తపద్మములపై నంటినయళులు నా
రంగైన నీలంపుటుంగరములు
నుదయాచలంబుపై గదలనిజాబిల్లి
బొలుచు వజ్రపుశిరోభూషణంబు

గీ॥ దాల్చె నప్పుడు ధారుణీధవుడు మఱియు
దగినభూషావిశేషముల్ దలిరుబోండ్లు
మేన గై సేయ వలరాజు మేనమామ
రిక్కగమిలోన జెలువొందురీతి నలరి. 52

ఉ॥ నిద్దపుమించు నించు బురణించు జిగందళుకించు మేలుడా
లద్దము జూపె నొక్కముకురాస్య నృపాలునిముందటన్ నృపా
యుద్ధపుసారుగేరుగనుమా యనుమానము వద్దు వద్దు నా
ముద్దుమొగంబుతీరు తుదిముట్టగ నంచు వచించు వైఖరిన్. 53

వ॥ అయ్యవసరంబున. 54

చ॥ తడ వెడలేదు లగ్న మిదె తారసిలెం గద యంచు బ్రాహ్మణుల్
బడిబడి బల్కుచుండ నరపాలకు డందల మెక్కి తూర్యముల్
గడలుకొనంగ సద్భటనికాయము గొల్వగ వేడ్క వచ్చి య
ప్పుడు శుభవేదికానికటభూమి వసించెను సంభ్రమంబునన్. 55

ఉ॥ బంగరుగద్దె పెట్టె నరపాలవరేణ్యుని కొక్క హేమగౌ
రాంగి మృగాక్షి యొక్కతె రయంబున గెంపులగిండి నీరుదో
యుం గడిగెం బదంబు లొకయుంగనరం గలరంగ భీతసా
రంగవిలోలదృక్చలతరంగములం గడు వెల్లి దెల్పుచున్. 56

క॥ ఆరతివల్లెరములు దై
వారగ గై సేసి వారిజాస్యలు వేడ్కన్
నీరాజనము లొసంగిరి
యారూఢిగ నమ్మహీతలాధీశునకున్. 57

క॥ కుసుమపురవిభుడు రయమున
వసమప్రాభవసమేతుడై యుచటికి నిం
పెసగ దనూభవ దెమ్మని
బిసరుహలోచనల బంపువెట్టిన నంతన్. 58

సీ॥ కంకణఝుణఝుణత్కారంబు రెట్టింప
సుందరీమణి యొకర్తు సురటి వీవ
నూర్మికామణి సుపరిభోర్మికల్ మెఱయ గో
మలి యొకర్తు తెలనాకుమడపు లొసగ
సరిపేదకా నసియాడుచుండగ నొక్క
చాన పయ్యెదకొంగు చక్క సేయ
జిగుచూపు నిగుడించి మగువ యొకర్తు పై
బడుసుందరుల బరాబరులు సేయ
గీ॥ రమణు లిరుచక్కియల ధవళములు పెండ్లి
పాటలను బాడుచుండ వైభవముతోడ
వచ్చి జనకునిదరి నొప్పె వసజనయన
తెరమఱుంగున గ్రొమ్మించుదీవె యనగ. 59

వ॥ అప్పుడు. 60

సీ॥ కులుమదామంబులు ఘుమఘుమసౌరభ
శ్రీగంధమును హేమచేలములును
గర్ణభూషణములుం గరము లంగదములు
బచ్చలకడియముల్ బతకములును

బంగారుగొడుగులు బల్లకు లశ్వజా
తంబులు భద్రదంతావళములు
నాందోళికలు మణిస్యందన బృందంబు
లార్యవర్ణితగోసహస్రములును
గీ॥ మొదలయినపారితోషికములు ముదమున
నొసగి శాస్త్రోక్తముగ ధారవోసె స్వతను
జాత నప్పుడు పత్నీసమేతు డగుచు
జెలగి వరునకు శృంగారశేఖరుండు. 61

మ॥ అలరుంజప్పర ముప్పరం బలమి సొంపార న్మణిస్ఫూర్తిమం
జుల మా కౌతుకవేదిమీాన సుజనస్తుత్యాకృతిన్ నిల్చి మం
గళసూత్రంబు నృపాలశేఖరుడు వేడ్కం దత్పయోజాననా
గళసీమన్ ఘటియించె బంధుజనవర్గం బాత్మ నుప్పొంగగన్. 62

వ॥ అంత. 63

క॥ పతి సతిపై సతి పతిపై
నతులితచతురతల జల్లులాడిరి ధవళా
క్షతమౌక్తికములు దలఁబ్రా
లతికుతుకిత లగుచు సుమతు లభినందింపన్. 64

చ॥ చెలువయు జెల్వుఁ డొండొరుల జేరి ఘనాక్షతమౌక్తిక వ్రజం
బులు నిజమస్తకాగ్రముల బూనుప జిందరవంద రైనసే
సలు కర మొప్పె దత్కరవిసారివిభాకచదేహసుప్రభా
కలన విచిత్రరత్నములకైవడి జూపర కద్భుతంబుగన్. 65

క॥ పతియనుమతి మతిబూనిన
సతి గుణవతి గతి విజితవశాప్రతతి సరుం
ధతి గని మ్రొక్కి ధరణీ
పతియును మదవతియు శ్రీవిభాసురలీలన్. 66

సంపాదకీయము

పాఠకమహాశయులారా!

ఇయ్యది శ్రావణభాద్రపదముల వర్షర్తుపత్రిక. గత పత్రికలలో శ్లోకాంధ్రీకరణ సమస్యాపూరణ విషయము లొసంగబడి పలువురు కవులచే పూర్తిగావింపబడినవి. వారికి మాధన్యవాదములు. గతసంచికకు బంపినవారి రచనలలో యతిభంగములు, విసంధులు, పదదోషములును గొన్నిగలవు. రచయితల సంఖ్యయమితమై యన్యరచయితల వ్యాసాదికముల కాతంకముగల్గుచున్నది. కావున గీర్వాణాంధ్రీకరణ సమస్యాపూరణముల నింతటితో జాలించి యీ మూడవ సంచికలో నష్టావధానమున నొండగు దత్తపదిరచనార్థము ద్వివిధములగు రెండు ప్రకటించితిమి. మా కవివరు లీరచనల సకాలమున నుత్తరసంచికలో బ్రచురింప బంపెదరుగాక-

సంపాదకుడు

కవికంఠీరవ, కవిమూర్ధన్య,

ప్రౌఢకవిచంద్ర, విద్వత్కవివర

కాకరపర్తి కృష్ణశాస్త్రి.

సంపాదక సహాయకుడు

విద్వాన్, గున్నేపల్లి అక్షయలింగకవి

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు

*1	సంపుటము	...	...	...	15-00
*2	,,	...	...	...	15-00
3	,,	...	...	...	15-00
4	,,	...	...	...	15-00
5	,,	...	...	...	15-00
6	,,	...	...	...	15-00
7	,,	...	...	...	15-00

* పునర్ముద్రితములు గానున్నవి.

Note:-7వ సంపుటములో ననుబంధము (శ, ష, స, హ)లు ముద్రిత మగుచున్నవి.

ప్రతులకు:

ఆంధ్ర సాహిత్య పరిషత్తు (రిజిష్టర్డు)

రామారావు పేట

కాకినాడ

తూర్పుగోదావరిజిల్లా.

Edited by K. Krishnasastry, Published by Andhra Sahitya Parishat and Printed by J. Bhaskara Rao at Republic Press Main Road, Kakinada.